

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :14 సంచిక: 06 హైదరాబాద్ 2014 అక్టోబరు పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-

## యాద్ రఖియే!

# జూబ్లీహిల్స్ బాబా సెంటర్ 28వ వార్షికోత్సవం

**(2014 నవంబరు 9, ఉదయం 7 నుండి సాయంత్రం వరకూ)**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ బాబా సెంటర్ 28వ వార్షికోత్సవం సందర్భంగా 2014 నవంబరు 9, ఆదివారం, ఉ. 7 నుండి సాయంత్రం వరకూ ప్రత్యేక సహవాస్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. మెహెరాబాద్, నుండి మరి ఇతర ప్రాంతాల నుండి బాబా ప్రేమికులు పలువురు హాజరవుతున్నారని ఆయన అన్నారు. జంటనగరాలలో వున్న బాబా ప్రేమికులు, హైదరాబాద్ చుట్టుప్రక్కలనున్న పట్టణాల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. **మరిన్ని వివరాలకు శ్రీ రాజేంద్ర మెహెర్ (98490-46848) సంప్రదించగలరు.**

# Discovering the Avataric Treasure

2015 ఫిబ్రవరి 13, 14 తేదీలలో మెహెరాబాద్‌లో రెండ్రోజుల సహవాస్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్, మెహెర్‌బాబా ట్రస్టు, శ్రీధర్ కేల్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 2014 సెప్టెంబరు మెహెర్‌బాబా సంచికను దయచేసి చూడగలరు.

# భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్రం 75వ వార్షికోత్సవం

బెంగళూరుకు సమీపంలోని భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్రం 75వ వార్షికోత్సవాన్ని 2014 డిశెంబరు 16,17 తేదీలలో నిర్వహిస్తున్నట్లు శ్రీ వి. దేవారావు (09880311569, 09731566120) ఒక ప్రకటనలో తెలిపారు. డిశంబరు 16 ఉదయం 8 నుండి ఆ మర్నాడు సాయంత్రం 5 గంటటల దాకా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు శ్రీమతి నర్మద నగేష్ ( 09980522414) సంప్రదించగలరు.

# మెహెర్‌బాబా పత్రిక

మెహెర్‌నామ వ్యాప్తికి మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.

## బాబా సందేశం

భగవంతుని కృప పొందాలంటే, ఇతరులను పరోక్షంలో కూడా నిందించవద్దు.

**Grace of God can be attained by never backbiting.**

**- మెహెర్‌బాబా**


**గౌరవ సంపాదకులు**

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

**040-65699611**


## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. పండరీపూర్ పర్యటన | 6-10 |
| 3. తెలుగు సహవాస్ | 11-16 |
| 4. సూరత్‌లో బాబా సందేశం | 17-18 |
| 5. మా మాటలు | 19 |
| 6. లార్డ్ మెహెర్ | 20-27 |
| 7. సూరత్ సహవాస్ | 28-32 |
| 8. సావక్ కొత్వాల్ | 33-38 |
| 9. జీవిత సభ్యుల వివరాలు | 39-40 |


**ముఖ చిత్రం మెహెర్‌బాబా పండరిలో కుష్టువానికి స్నానం చేయించారు.**


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

**యాద్ రఖియే!**

# ఖోజాగూడాలో అక్టోబరు 19

హైదరాబాద్ నగర శివార్లలో గల ఖోజాగూడా కొండ గుహ సమీపంలో, మనోనాశ్ వార్షికోత్సవం సందర్భంగా, 2014 అక్టోబరు 19 ఆదివారం ఉ.10 నుండి మధ్యాహ్నం 12 వరకూ ప్రత్యేక బాబా ప్రేమిక సత్సంగ్ నిర్వహిస్తున్నట్లు శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. ఖోజాగూడ కొండ గుహలో మెహెర్‌బాబా 1951 అక్టోబరు 15 నుండి 24 వరకూ నవజీవనంలో భాగంగా **మనోనాశ్** కార్యక్రమాన్ని నిర్వహించారన్న సంగతి పాఠకులకు తెలుసు. **అత్యంత ఆధ్యాత్మిక విశేషత** గల ఈ కార్యక్రమానికి బాబా ప్రేమికులందరూ ముఖ్యంగా **హైదరాబాద్‌కు చుట్టుప్రక్కల గల ఇతర పట్టణాల వారందరూ అధిక సంఖ్యలో ఈ అరుదైన సత్సంగ్‌లో పాల్గొనవల్సింది.** ఇంతక్రితం వరకూ వయస్సురీత్యా పెద్దవాళ్ళు మనోనాశ్ గుహ వరకు వెళ్ళేందుకు వీలుగా వుండేది కాదు. ఐతే, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మనోనాశ్ గుహ దాకా తీసుకెళ్ళేందుకు తగిన ఏర్పాట్లు నిర్వాహకులు చేపట్టారు.

ప్రతి రెండవ శనివారం ఉదయం 8 నుండి 10 దాకా బాబా సత్సంగ్ కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.

**2014 అక్టోబరు 19న ఉ. 8 గంటలకు కోఠి, మల్కాజిగిరి, దిల్‌షుక్‌నగర్ బాబా సెంటర్‌ల నుండి ఖోజాగూడా వెళ్ళేందుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు శ్రీ రాజేంద్ర మెహెర్ (98490-46848) సంప్రదించగలరు.**

## చీపురుపల్లిలో బాబా రజతోత్సవ వేడుకలు

### 2014 నవంబరు 2 ఆదివారం

అవతార్ మెహెర్‌బాబా చీపురుపల్లి సెంటర్ రజతోత్సవ వేడుకలు 2014 నవంబరు 2 ఆదివారం, టి.టి.డి. కళ్యాణమండపం, చీపురుపల్లిలో జరుపుతున్నట్లు శ్రీ పెద్ది మహేశ్వరరావు, అధ్యక్షులు (9393433034), గొర్లె రమణ, కార్యదర్శి (94409 79824) ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ శ్రీధర్ కేల్కర్, చైర్మన్, బాబా ట్రస్టు, శ్రీమతి తాడేపల్లి సీతామహాలక్ష్మి, శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ యస్.వి.ప్రసాదరాజు, శ్రీ డి. బాలక్రిష్ణ మెహెర్, ఢిల్లీ, శ్రీ సి. వై. చింతామణి, శ్రీ డి. శ్రీనివాసరావు, శ్రీ పండుగ రమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా శ్రీ మహేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

సంపాదకీయం

# చక్రభ్రమణం

మెహెర్‌బాబా ఒక సందర్భంలో
జనన మరణాల గురించి ప్రస్తావిస్తూ...
మనిషి చొక్కా మార్చుకున్నట్లు
ఒక వ్యక్తి మరణానంతరం, ఆత్మ మరో దేహంతో జన్మిస్తుందన్నారు.
పునరపి మరణం – పునరపి జననం.
ఇదొక చక్రభ్రమణం.
ఒక నటుడు భిన్న పాత్రలు పలు సినిమాలలో పోషించినట్లు
జనన మరణాలను పోల్చవచ్చన్నారు.
నేను మీ మధ్య చురుకుగా అనేక మాటలు మాట్లాడుతున్నా
నిజానికి తాను మరణించిన వానితో సమానం అన్నారు.
ఎవరైతే ఈ ప్రపంచంతో సంబంధం లేకుండా చనిపోయినవానితో
సమానంగా ఉంటారో వానికి మరణం ఉండదన్నారు.
మీలోని కోర్కెలు నశించాలి.
ప్రాపంచిక విషయాలపై భ్రమలు తొలగాలి.
మాయ, సంస్కారాలు మటుమాయం కావాలి.
ప్రాపంచిక విషయాలపై దృష్టి సారించకుంటే
బాధల నుండి విముక్తి లభించినట్లే.
బంధనాలు నెత్తి మీద జుత్తులాంటిది.
జుత్తు పెరిగిన కొద్దీ వాటి సంరక్షణ భారం అధికమౌతుంది.
మానవ జీవిత లక్ష్యం భగవదైక్యం కావాలి.
అమరత్వం సిద్ధించాలంటే అవతారుని సహాయం తప్పనిసరి.
సద్గురువుని అనుసరించడం అత్యుత్తమం.
అనేక ఆధ్యాత్మిక మార్గాలలో ఇది శ్రేష్ఠం.
నిరంతరం భగవంతుని ధ్యాసలో గడపడం,
ప్రేమతో నిస్వార్థంగా పలువురికి సేవ చేయాలని అభిలషించడం
ద్వారా జీవిత లక్ష్యాన్ని సులువుగా చేరగల్గుతారని
బాబా తన సందేశంలో అన్నారు.

❋

"అవేకనర్ ఆంగ్ల పత్రిక"లో ఏరుచ్ జెస్సావాలా రాసిన యాత్రాకథనం ఆధారంగా

# పండరీపూర్ పర్యటన



1954 సెప్టెంబర్ 12న మెహెర్‌బాబా అహ్మద్‌నగర్‌లో బహిరంగ ప్రజాదర్శనం ఇచ్చారు. వేలాదిమంది ఆరోజు బాబావారిని దర్శించుకున్నారు. అలా దర్శించుకున్నవారిలో గాడ్గే మహారాజ్ కూడా ఉన్నారు. గాడ్గే మహారాజ్‌ని ఒక గొప్ప సాధువుగా దక్కన్ పీఠభూమిలో ఆరాధిస్తారు. సెప్టెంబర్ 12న బాబాను దర్శించుకుని ఆ మర్నాడు మెహెరాజాద్‌లో వుంటున్న బాబా దగ్గరకు వెళ్ళి, పండరీపూర్ విచ్చేయవల్సిందిగా బాబాను ఆహ్వానించాడు. అహ్మద్‌నగర్‌కు 160 కి.మీల దూరంలో, చంద్రభాగ నదీ తీరాన పండరీపురం ఉంది. పండరిలో శ్రీకృష్ణుడిని విఠోభాగా ఆరాధిస్తారు. ఇది ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన దేవాలయం. ఇక్కడ ఆలయంలో వున్న శ్రీకృష్ణుడు తన భక్తులతో మాట్లాడతాడని, కృష్ణుని ప్రతిమ రాతి శిలగా వున్నా భక్తులందించే ప్రసాదాన్ని స్వయంగా స్వీకరిస్తాడని కథలుగా చెప్తారు. ప్రతి సంవత్సరం నవంబరు నేలలో ఇక్కడ నిర్వహించే మేళాకు కృష్ణుని భక్తులు పెద్దఎత్తున పండరీపూర్‌కు చేరుకుంటారు. గాడ్గే మహారాజ్ ఆహ్వానం మేరకు 1954 నవంబరు 6, 7 తేదీలలో పండరి వెళ్ళేందుకు బాబా అంగీకరించారు. మహారాష్ట్రలోని సతారా నుండి నవంబరు 6 సాయంత్రం 4 గంటలకు బాబా పండరీపురం చేరారు. పండరికి చేరుకున్నాక, విఠోబా పండరికి వచ్చాడని గాడ్గే మహారాజ్‌కి కబురు పంపారు. రాబోయే 24 గంటలు ఈ విఠోబా ఇక్కడే ఉంటాడని, గాడ్గే మహారాజ్ ఆహ్వానాన్ని మన్నించి తానిక్కడికి వచ్చానని బాబా అన్నారు. అయితే, గాడ్గే మహారాజ్ రెండు విషయాలు మాత్రం తనని అడగవద్దని హెచ్చరించారు. 1. తన మౌనం విడనాడమని 2. తాను త్యజించిన అక్షర ఫలకం తిరిగి పట్టుకోమని అడగొద్దన్నారు. మెహెర్‌బాబా అక్షర ఫలకాన్ని 1954 అక్టోబరు 7న వదిలిపెట్టారు. అలాగే, మెహెర్‌బాబా నవంబరు 6 రాత్రికి ఉపవాసం వుంటానన్నారు. ఆ రాత్రి నిద్రపోకుండా జాగరణ ఉంటానన్నారు. సాధ్యమైనంత వరకు విచ్చేసిన యాత్రికుల నడుమ ఉంటానన్నారు. ఆ దరిమలా మెహెర్‌బాబా ఆయన మండలివారికి

గాడ్గే మహారాజ్ స్వయంగా స్వాగతం పలుకుతూ, విశాలమైన పెద్ద ధర్మశాలలో బస ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంగణంలో వేలాదిమంది భక్తజన సందోహం మెహెర్‌బాబాను దర్శించుకునేలాగా ఏర్పాటు చేశారు. ఈ దర్శన కార్యక్రమంలో బాబాకు ఎత్తైన ఆసనంపై పెద్ద కుర్చీ ఏర్పాటు చేశారు. నిజానికి బాబా యాత్రికులతో సమానంగా నేలమీదనే కూర్చోవాలనుకున్నారు. కానీ మహారాజ్ కోరిక మేరకు ఎత్తైన కుర్చీపై కూర్చుని విచ్చేసిన భక్తులందరికీ దర్శనమిచ్చారు.

ధర్మశాలలో వున్న విఠోబా దేవాలయానికి ఎదురుగా బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటుచేశారు. బాబా కుర్చీలో కూర్చొని వుంటే, బాబా వెనుకనే పండరి విఠలుడి విగ్రహం వుంది. ఎదురుగా చూసేవారికి విఠలుడి స్థానంలో మెహెరుని దర్శనం కనిపిస్తుంది. సజీవుడైన విఠోబా మీ ముందరే వున్నాడు. సంపూర్ణంగా దర్శించుకోమని గాడ్గే మహారాజు భక్తులందరికీ పిలునిచ్చాడు. బాబాకేసి చూస్తూ,
బాబా రాకతో తాను పరమానందభరితుడునయ్యానని అన్నాడు.
తన జన్మ ధన్యమైందన్నాడు. బాబాను తనివితీరా దర్శించుకోండి.
సాక్షాత్తూ జగద్గురువు మన మధ్యకు వచ్చాడు. హృదయపూర్తిగా
మెహెర్‌బాబాను దర్శించుకోండి. సాక్షాత్తు శ్రీకృష్ణుడు మెహెర్‌బాబాగా
మనమధ్యకు వచ్చాడని గాడ్గే మహారాజ్ ఆనాటి భక్తులను కోరాడు.
మహరాజ్ ఈ మాటలు అంటున్నప్పుడు మెహెర్‌బాబా కొన్ని క్షణాలు లేచి నిలబడ్డారు.
విచ్చేసిన భక్తులు ఆ సమయంలో పరమ భక్తిలో తేలియాడుతున్నారు.
ఆ పిదప బాబా దేవాలయ మెట్లమీద కూర్చున్నారు.
భక్తులు భగవాన్ శ్రీకృష్ణుడికి భజన చేస్తుంటే బాబా కూడా లయబద్ధంగా తాళం
వేశారు. కొద్ది నిముషాల తర్వాత భజనను ఆపమని గాడ్గే మహారాజ్
సంజ్ఞలు చేశారు. నిలువెత్తు పూల దండను బాబా మెడలో వేసి, మహారాజ్
బాబా పాదాలకు భక్తితో ప్రణమిల్లాడు.
గాడ్గే మహారాజ్‌ను స్థానికులు సద్గురువుగా ఆరాధిస్తారు.
మహారాజ్ మాట్లాడుతూ, బాబా దర్శనం కోసం కొన్ని వేల మైళ్ళ నుండి
ఎంతో శ్రమతో ఆయన క్షణకాల దర్శనార్థం ఎందరో వస్తుంటారు.
అలాంటిది అవతారుడు మీ మధ్యకు వచ్చాడు. ఇది మీ పూర్వజన్మ సుకృతం అని
భక్తులనుద్దేశించి అన్నారు. మీ అందరి కోసం ఆయన సతార నుండి వచ్చారన్నాడు.
ఆయన రాకను మీరందరూ సద్వినియోగం చేసుకోండన్నారు.
చివరిగా **మెహెర్‌బాబాకి జై** అని బిగ్గరగా **మహారాజ్ జైజై** అని
జయజయనాదాలు చేశారు. ఆ తర్వాత బాబా మండలిలో వున్న కొందరిని
బాబా గురించి వివరంగా తెలియజేసేలా ప్రసంగించమని మహారాజ్ కోరారు.

భక్తులు మధ్యలో భక్తి గీతాలు ఆలాపించారు. సాయంత్రం 6.30 ప్రాంతంలో మెహెర్‌బాబాకి జై, గాడ్గే మహారాజ్‌కి జయజయ నినాదాల మధ్య మహారాజ్, బాబాను కారులో ఎక్కించుకుని దగ్గర్లో వున్న మరో ధర్మశాలకు టీ కోసం తీసుకువెళ్ళాడు. ఈ ధర్మశాల ప్రాంగణం ఊరికి దూరంగా ప్రశాంతంగా ఉంది.

బాబా దర్శనార్థం బాబా ప్రేమికులు కొందరు దూర ప్రాంతాల నుండి పండరికి వచ్చారు. వారందరికీ కూడా ఈ ధర్మశాలలోనే బస ఏర్పాటు చేశారు. వారందర్నీ చూసి బాబా చాలా సంతోషించారు.

టీ త్రాగిన తర్వాత బాబా తన ప్రేమికులను భజన గీతాలు ఆలపించమన్నారు. ఆ రోజు రాత్రి ఎవ్వరూ నిద్రపోవద్దని బాబా ఆదేశించారు. భజనలు, పాటలతో ఆ రాత్రంతా జాగరణ చేద్దామన్నారు.

అంటే ఇంతటితో గాడ్గే మహారాజ్ ఏర్పాటు చేసిన కార్యక్రమం పూర్తయినట్లు కాదు. ఇది కేవలం కొద్దిసేపు విశ్రాంతి మాత్రమే. బాబా ఇక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటుండగా చంద్రభాగ నదీ తీరాన మహారాజ్ పెద్ద ఎత్తున అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

ఆప్రాంతంలో గాడ్గే మహారాజ్ ఆయన శిష్యుల ప్రసంగాలు, భజనలు ఆ రాత్రంతా వున్నాయి. గాడ్గే మహారాజ్ పాడే కీర్తనలు, ఆయన సందేశం ఆలకించడానికి వేలాది మంది భక్తులు అనేక ప్రాంతాల నుండి ప్రతి ఏటా తరలి వస్తారు.

అనంతరం రాత్రి 9.30 ప్రాంతంలో చంద్రభాగ నదీ తీరానికి మెహెరుడిని సాదరంగా తీసుకుని వెళ్ళారు. గాడ్గే మహారాజ్‌కు అప్పటికే 85 సంవత్సరాలు నిండాయి. గత 50 సంవత్సరాలుగా ఆయన భగవాన్ శ్రీకృష్ణుడి కీర్తనలు ఆలాపిస్తూ భక్తజనాన్ని ఉర్రూతలూగిస్తున్నాడు.

గాడ్గే మహారాజ్ – బాబా ప్రక్కనే కూర్చున్నాడు.

తల్లి దగ్గరకి చేరిన బిడ్డలాగా బాబాకి దగ్గరగా గాడ్గే మహారాజ్ కూర్చున్నాడు. ఇదొక అరుదైన దృశ్యం. ఆ రోజు పౌర్ణమి రాత్రి. అ ప్రాంగణం విద్యుత్ కాంతులతో నిండి వుంది. ఆ కాంతుల నడుమ మెహెర్‌బాబాను భక్త జన సముద్రం తనివితీరా దర్శించుకుంది. జగద్గురువు మన మధ్యకు వచ్చాడు అని మరోమారు భక్తులనుద్దేశించి మహారాజ్ బిగ్గరగా ప్రకటించాడు.

ఇక్కడికి విచ్చేసినవారందరూ ఎంతో అదృష్టవంతులు. శిలా ప్రతిమలో భగవంతుని దర్శించుకుందామని విచ్చేసిన వారికి సశరీరుడైన జగద్గురువు దర్శనం లభించిందన్నాడు. బాబా ఈ రోజున మన మధ్యన వుండటంతో తన ఆనందానికి అవధులు లేవని మహారాజ్ ప్రకటించాడు. ఆ వాతావరణమంతా ప్రేమమయంగా వుంది.

మహారాజ్ శిష్యులు కైకాడీ మహారాజ్, నామానంధ్ మహారాజ్‌లు భక్తులనుద్దేశించి ప్రసంగించారు. గతంలో ఈ పవిత్ర నదీ తీరానికి ఎందరో పుణ్యపురుషులు విచ్చేశారని గుర్తుచేశారు. సద్గురువులు దామాజీ, నామ్‌దేవ్, తుకారామ్, సోపాన్, ముక్తాబాయ్ వంటి సద్గురువులెందరో ఇక్కడికి విచ్చేశారన్నాడు. మధ్య మధ్యలో మెహెర్‌బాబాకి జై, గాడ్గే మహారాజ్‌కి జై అని భక్తులు జయజయధ్వానాలు చేశారు. ఈ సమయంలో గాడ్గే మహారాజ్ సున్నితంగా భక్తులని హెచ్చరిస్తూ, జగద్గురువు **మెహెర్‌బాబాకి జై** అని మాత్రమే అనాలని హెచ్చరించారు. తన నామం ఉచ్చరించవద్దన్నారు. అనంతరం నడిరాత్రి 12.45 నిముషాల సమయంలో గాడ్గే మహారాజ్ బాబాను కార్లో కూర్చుండబెట్టుకుని ధర్మశాల బస దగ్గరకు వెళ్ళారు. గాడ్గే మహారాజ్, బాబాతో మాట్లాడుతూ తన వయస్సు పైబడిందన్నాడు. ఇక ఏమాత్రం కార్యక్రమాలు చేపట్టే స్థితిలో లేనన్నాడు. తనని బాబా చెంతకు తీసుకోమని కోరాడు. బాబాకు తానేమాత్రం భారం కానని అంటూ, కేవలం తినడానికి కొద్దిపాటి తిండి, కట్టు బట్ట ఇస్తే చాలన్నాడు. బాబా ప్రేమగా దగ్గరకు తీసుకుని మహారాజ్‌కు ఆలింగనం ఇచ్చారు. అనంతరం, మండలివారితో ముందుకు సాగుతూ, మహారాజ్ మాటలు నాకు మాత్రమే అర్థమవుతాయన్నారు. గాడ్గే మహారాజ్ స్వచ్ఛమైన సాధువన్నారు బాబా. మహారాజ్ నా నిజస్వరూపం ఎరిగినవాడని బాబా అన్నారు. ధర్మశాల దగ్గర కారు దిగుతూ, కేవలం హరిజనుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన ధర్మశాలను ఆ మర్నాడు బాబా దర్శించాలని మహారాజ్ కోరాడు. ఈ నిమ్న జాతీయులు అగ్ర కులాలవారితో కలవలేరని, వారి కోసం ప్రత్యేకంగా ధర్మశాల నిర్మించామని మహారాజ్ అన్నాడు. అందుకు బాబా అంగీకరించారు. అంతేకాదు, అక్కడికి దగ్గర్లో వున్న కుష్ఠు వ్యాధిగ్రస్తుల కాలనీని కూడా సందర్శిస్తానన్నారు. ఒక కుష్ఠువానికి స్నానం చేయిస్తానని, అనంతరం సతారాకు తిరిగి వెళ్తానని అన్నారు. ఆ రాత్రికి బాబా మండలివారందరూ ఊరికి దూరంగా వున్న ధర్మశాలలో జాగారణ చేశారు. బాబా సంజ్ఞలతో అనేక సందేశాలు ఇచ్చారు. పూణే భజన మండలివారు భక్తి గీతాలు తెలవారుఝామున 5 గంటల దాకా ఆలాపించారు. ఆ తర్వాత బాబా అందర్నీ ఒక గంటసేపు బయటకు వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకుని 6 గంటలకల్లా తిరిగిరమ్మనారు. ఆ దరిమిలా ఉదయం 8 గంటలకు బాబాను తోడ్కొని వెళ్ళేందుకు గాడ్గే మహారాజ్ విచ్చేశాడు. హరిజన బాలుర కోసం కొత్తగా నిర్మించిన స్కూలుని దారిలో చూపించారు. హరిజన బాలురు అనేకమంది జయజయధ్వానాలు చేస్తూ బాబాను దర్శించుకున్నారు. ఆ తర్వాత అక్కడ్నుండి కుష్ఠు వ్యాదిగ్రస్తుల

కాలనీకి వెళ్ళారు. కాలనీలో వున్న కుష్ఠు వ్యాధిగ్రస్తులందరూ విచ్చేసిన యాత్రికుల దగ్గర భిక్ష కోసం వెళ్ళారు. ఒకేఒక కుష్ఠి వ్యాధిగ్రస్తుడు కాలనీలో మిగిలి వున్నాడు. బాబా అతనికి తన స్వహస్తాలతో వేడినీళ్ళ స్నానం చేయించారు.
అనంతరం అతనికి ఒక జత బట్టలు ఇచ్చి, అతనికి పాదాభివందనం చేశారు.
ఆ వెనువెంటనే నామానంధ్ మహారాజ్ ధర్మశాలకు వెళ్ళారు.
ఎందరో భక్తులు బాబాను దర్శించుకుని పూలమాలలు వేశారు.
బాబా పండరీపూర్ వచ్చినందుకు తానెంతో బాబాకు రుణపడి వున్నానని, తన ఆనందానికి అవధులులేవని గాడ్గే మహారాజ్ బాబాతో అన్నాడు.
నాసిక్ కూడా రావల్సిందిగా బాబాను గాడ్గే మహారాజ్ ఆహ్వానించాడు.
తానిక ఎక్కడికీ వెళ్ళనని, సతారాలో కొంతకాలం ఉండదల్చానని బాబా అన్నారు.
ఇకపై తాను ప్రజా దర్శనాలు ఏమాత్రం ఇవ్వనన్నారు.
కార్లో కొద్దిసేపు మౌనం రాజ్యమేలింది. ధర్మశాల వచ్చిన తర్వాత బాబా – మహారాజ్ ఇద్దరూ కారు దిగారు.
మహారాజ్ మరోమారు బాబాకు పాదాభివందనం చేశాడు.
మహారాజ్ శిష్యులు, భక్తులు కూడా బాబాను దర్శించుకున్నారు.
ఆ పిదప, అవతార్ మెహెర్‌బాబాకు జైజై నినాదాల నడుమ బాబా ప్రయాణిస్తున్న కారు సతారా వైపు పరుగులు తీసింది. ❀

# విశాఖపట్నం

విశాఖపట్నం బాబా సెంటర్ ప్రత్యేక సహవాస్‌ను Highest of the High శ్రీమతి మెహెరా ఆధ్వర్యంలో సెప్టెంబరు 14న ఏర్పాటు చేసినట్లు శ్రీ ఎన్.వి.ఎస్. రామారావు, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కె.వి.రత్నం, శ్రీ ప్రసాదరాజు, శ్రీ ఎల్.వి.ఆర్.మూర్తి ,శ్రీ ప్రకాశరావు & పార్టీ, శ్రీకాకుళం నాయుడు, అనకాపల్లి, శ్రీమతి చెట్టు విజయలక్ష్మి, శ్రీ ప్రకాశరావు, మెహెర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పావగడ బాబా సెంటర్

ప్రతినెలా ఆఖరి ఆదివారం పావగడ సెంటర్‌లో ప్రేమిక సహవాస్ ఉ. 5 నుండి రాత్రి 8.30 దాకా నిర్వహిస్తున్నట్లు బాబా ప్రేమికులు శ్రీ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. పలు బాబా సెంటర్ ప్రేమికులు పలువురు విశేషంగా హాజరవుకావల్సిందిగా మెహెరానంద్ (974381407) ఒక ప్రకటనలో కోరారు.

# తెలుగు సహవాస్

1931లో మెహెర్‌బాబా ఓడలో ఇంగ్లాండు వెళ్తుండగా
మహాత్మాగాంధీ బాబాను కలిసారు.
ఆ సందర్భంగా జరిగిన మాటల్ని బాబా ఇలా చెప్పారు.
నేను మొదటిసారిగా యస్.యస్. రాజపుటాన ఓడలో ఇంగ్లాండుకు బయల్దేరాను.
అదే ఓడలో గాంధీ కూడా ప్రయాణం చేస్తున్నారు.
వరుసగా మూడు రోజులు గాంధీ నా గదికి వచ్చారు.
వచ్చినప్పుడల్లా రెండు గంటలకు పైగా నాతో గడిపారు.
ఆ రోజుల్లో నేను అక్షర ఫలకం ఉపయోగిస్తున్నాను.
ఆయన పి.ఏ. గా ఉన్న మహదేవ్ దేశాయ్ కూడా గాంధీతో వచ్చాడు.
కానీ ఆయన నా గది బయటనే ఉండేవాడు.
ఆ మాదిరిగా నాతో గాంధీజీ ఏకాంతంగా సమావేశమయ్యాడు.
గాంధీజీ హృదయం చాలా స్వచ్ఛమైనది.
అతను ఉన్నతోన్నతమైన వ్యక్తి. స్వచ్ఛమైనవాడు.
గాంధీజీని నా ప్రక్కనే కూర్చోబెట్టుకున్నాను.
ఆధ్యాత్మికంగా ఆయన నన్నెన్నో ప్రశ్నలువేసి అడిగి తెలుసుకున్నారు.
ఇదంతా ఎందుకు మీతో చెప్పాల్సివచ్చిందంటే,
దీనికి ప్రత్యేక కారణం ఉందన్నారు బాబా.
కాళ్ళు జాపుకుని ప్రశాంతగా నా ఎదుట కూర్చోవడానికి సంబంధించినది ఈ విషయం.
ఒకరోజున గాంధీ నాతో గుజరాతీలో మాట్లాడుతూ నీవు మౌనం వీడి మాట్లాడితే
నీ మాటలు ఈ ప్రపంచం వింటుందని అన్నాడు.
నేను రాసిన కొన్ని ఆధ్యాత్మిక పుస్తకాలను గాంధీజీ చదివాడు.
నా భగవతత్వం, నా మౌనం గురించి, నా సందేశాల గురించి తెలుసుకున్నాడు.
నేను త్వరలోనే మాట్లాడతానని చెప్పాను.
అయితే నేను ఆ వాగ్దానాన్ని నేటివరకు అమలు చేయలేదు.
ఎందువల్ల అంటే అనాదిగా నేను వాగ్దానాలు చేయడం,
తిరిగి ఆ వాగ్దానాలు అమలు పరచకపోవడం అనాదిగా జరుగుతూనే వుంది.
ఇది నా అలవాటు, ఎందుకంటే నాకు ఎలాంటి బంధనాలు ఉండవు కదా.
ఇదే విషయాన్ని గాంధీజీకి కూడా చెప్పాను. అయన నవ్వాడు.
ఒక సమయంలో టైం అయ్యింది ఇక వెళదాం అన్నట్లు మహదేవ్ దేశాయ్

గాంధీజీకి గుర్తు చేయబోయాడు.
మా గది తలుపుమీద ఇందుకు సంకేతంగా నెమ్మదిగా కొట్టాడు.
అయితే గాంధీజీ మా సంభాషణ ఇంకా పూర్తి కాలేదు,
కాసేపు ఆగమని మహదేవ్ దేశాయ్‌కి చెప్పాడు.
భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక గాంధీజీ వచ్చి నా దగ్గర స్థిరపడతానన్నాడు.
ఇవన్నీ గాంధీజీ స్వయంగా నాతో అన్న మాటలు.
సరే అంతా అయిపోయిన తర్వాత వెళ్ళిపోబోతూ, మీరు ఖద్దరు దుస్తులు,
ఖద్దరు టోపీ పెట్టుకోవచ్చు కదా అని గాంధీ సూచించాడు.
ఆయన వ్యాఖ్యలపై ఒక నవ్వునవ్వి గట్టిగా ఆలింగనమిచ్చి వీడ్కోలు పలికాను.
అనంతరం ఆయన వెళ్ళిపోయాడు. నాలుగో రోజున షౌకత్ ఆలీ వచ్చాడు.
ఆయన కూడా నా ఓడలోనే ప్రయాణం చేస్తున్నాడు.
నా దర్శనం కావాలని నా కార్యదర్శి ఛాన్జీని కోరాడు. అందుకు నేను అంగీకరించాను.
నా చేతిని ముద్దుపెట్టుకుని, నా గదిలో నా ప్రక్కనే కూర్చున్నాడు షౌకత్ ఆలీ.
షౌకత్ ఆలీది చాలా భారీ దేహం. దాంతో అతను కూర్చోగానే
ఆ కుర్చీకాస్తా విరిగి ముక్కలయ్యింది.
నేను, రుస్తుం, ఛాన్జీలం అతనికి సాయం పట్టి లేవదీశాం.
నేను హాస్య ప్రియుడ్ని. హాస్యాన్ని ఇష్టపడతాను.
సీరియస్‌గా చెప్పే కబుర్ల కంటే హాస్యప్రియ విషయాలను ఇష్టపడతాను నేను.
అందరూ నవ్వుతూ ఉండాలి. లోపల ఎన్ని బాధలు వున్నా బయటకి గంభీరంగా
ఉండటం అలవరచుకోవాలి. ఆరంగాం నుంచి వచ్చిన స్థానికులు
బాబా దర్శనం కోసం వేచి వున్నారు. బాబా వారి దగ్గరకు వెళ్ళాలి.
అందుకోసం బాబా ఏమన్నారంటే, నేను ఇలా మట్లాడుతూపోతే
దీనికి ముగింపు వుండదు. అందుకోసం ఇంతటితో ముగిద్దాం.
మీరుకూడా కాస్త సేద తీరి ధుని వెలిగించే కార్యక్రమానికి రమ్మనమన్నారు.
అందరం ప్రశాంతంగా అనేక విషయాలు విడమరచి ఉన్నది ఉన్నట్లుగా
మాట్లాడుకుందాం అంటూ,
పాద్రీ తనకు చెప్పిన విషయాన్ని ఒకదాన్ని చెప్తానన్నారు.
మీలో ఎవరో ఒకరు కొంత డబ్బుని విరాళంగా నాకు ఇద్దామనుకుంటున్నారని
చెప్పాడు. ఈ విషయమై మీకు కొన్ని సంగతులు చెప్తాను.
దాంతో మీకు అంతా అర్ధమౌతుంది.
నేను ఈ స్థితిలో ఉండడానికి కారణం పంచ సద్గురువులు అని మీకు తెలుసు.
ఈ అవతార కాలంలోనే కాదు, గత అవతారాలలో కూడా ఇదే మాదిరిగా జరిగింది.

పంచ సద్గురువులు నన్ను ఈ భూమ్మీదకు తీసుకువచ్చారు.
ఇదంతా భగవద్వచనం చదివితే మీకు స్పష్టంగా తెలుస్తుంది.
అయితే అంతమాత్రాన నేనెవరో నా నిజ స్వరూపాన్ని మీరు దర్శించలేరు.
అందుకు నాపట్ల అమిత ప్రేమ కలిగి వుండాలి.
నేను భగవద్వచనాన్ని మౌనంలో ఉంటూ అక్షర ఫలకంపై డిక్టేట్ చేశాను.
అమెరికా నుండి వచ్చిన డాన్ స్టీవెన్స్,
కొన్ని గాడ్ స్పీక్స్ గ్రంధాలను తనతో తీసుకువచ్చాడు.
అమెరికాలో ఈ పుస్తకాలు అమ్మకానికి వున్నాయి.
ఈ పుస్తకంలో కొన్ని అధ్యాయాలు చదివిన అమెరికన్లు
నాగురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారు.
మౌనంగా, అక్షర ఫలకంపై చూపిస్తూ రాసిన ఈ ఉద్గ్రంధానికి
ఒక ప్రత్యేకత ఉందని వారి అభిప్రాయం.
అక్షర ఫలకంపై నేను భగద్వచనం ఎలా చెప్పానో చూడాలని
వారు ఇటీవల గుజరాతీ సహవాస్ సమయంలో టీవీ కెమేరాతో చిత్రీకరించిన
వైనాన్ని బాబా వివరించారు.
ఆ తర్వాత పంచ సద్గురువులైన సాయిబాబా, ఉపాసనీ మహారాజ్, హజరత్ బాబాజాన్,
నారాయణ్ మహారాజ్, తాజుద్దీన్ బాబాల గురించి బాబా ఇలా అన్నారు.
సద్గురువు సాయిబాబా దగ్గరకి ఎవరైనా వెళ్ళగానే వారు జేబులో ఎంత డబ్బు వుందో
అడిగి అది అంతా తీసేసుకునేవాడు.
గుస్తాద్‌జీ ఒకసారి సాయిబాబా దగ్గరకు వెళ్ళితే,
అతని దగ్గర వున్న మొత్తం డబ్బులు తీసేసుకున్న సంగతి మీకు తెలుసుకదా అన్నారు.
సాయిబాబా యొక్క గొప్పతనం గురించి మీకు తెలియదంటూ,
ఆయన చుట్టుప్రక్కల ఉన్న భక్త జనావళికి
ప్రతినెలా కొంత మొత్తాన్ని ఇచ్చేవాడన్నారు.
ముఖ్యంగా సాయిబాబా దగ్గర బర్రాబాబా అని వుండేవాడు.
తన దగ్గరకు వచ్చేవారి నుండి వసూలైన డబ్బులో బర్రాబాబాకు రోజుకు
నూరు రూపాయలు సాయిబాబా ఇచ్చేవాడు. హిందువులు, ముస్లింలు ఇద్దరూ సమంగా
సాయిని గౌరవిస్తారు. భజనలు, కవ్వాలీలు పాడేవారు.
ఆయన దగ్గరకు వచ్చే జనావళిలో సగం మంది ఆయన భక్తులు కాగా,
మిగిలిన సగం ఈయనెక్కడ సాధువు, తన దగ్గరకు వచ్చేవారి జేబులు ఖాళీ చేయించే
ఈతనేమి సాధువనుకునేవారు. ఈ రోజున ఆయన భౌతిక దేహం వదిలేశాక
ఎక్కడ చూసినా సాయి ఆశ్రమాలు,సాయి మందిరాలు, సాయిబాబాపై సినిమాలు

కన్పిస్తున్నాయన్నారు. పలు ప్రాంతాల్లో సాయి మందిరాల నిర్మాణం జరిగింది.
ఆయన బ్రతికుండగా అనుమానించినవారే ఈ నిర్మాణాలను ఎక్కువగా చేపట్టారు.
ఉపాసనీ మహారాజ్ షిరిడిలోని ఖండోబా దేవాలయంలో ఉండేవాడు.
సుమారు మూడేళ్ళపాటు కేవలం మంచినీరు మాత్రమే ఆయన త్రాగి వున్నాడు.
వేరే ఆహారం ఏదీ తీసుకోలేదు. సాయిబాబా ఎవరో ఆయనకు ఒక్కడికే బాగా తెలుసు.
మహారాజ్ ఎంత గొప్పవాడంటే, ఆయన చూపు దుమ్మూ, ధూళిపై పడినా అది
భగవత్ సాక్షాత్కారం పొందుతుంది. అంతటి గొప్పవాడు మహారాజ్.
ఈయన దగ్గరకు వచ్చినవారెవరైనా డబ్బులు ఇవ్వబోతే వారు పారిపోయేటట్లు
వెంటపడేవాడు. ఎవ్వరి నుండి డబ్బు తీసుకునేవాడు కాదు.
కాలక్రమంలో ఎవరైనా ప్రేమగా ఎంతోకొంత ఇస్తే, అంగీకరించాడు.
ఇక బాబాజాన్. ఆవిడ ఈ విశ్వానికే మహారాణి.
ఆవిడ పూనే మహానగరంలో ఒక వేపచెట్టు క్రింద కూర్చొనేది.
ఆవిడ నిద్రపోవడం ఎరుగదు. నా మండలిసభ్యులు చాలామంది ఆమెను చూశారు.
ఆవిడ వయస్సులో పెద్దదైనా ఆమె ఎంతో ఉత్సాహంగా ఉండేది.
ఎండ, వాన, చలి వంటివి ఆమె పట్టించుకునేది కాదు.
ఆమె కూడా ఎన్నడూ డబ్బు తీసుకునేది కాదు.
డబ్బు పట్ల ఆసక్తి కనపర్చేది కాదు.
అలాగే, ఆవిడకి ఎలాంటి అవసరాలు, కోరికలు కూడా లేవు.
ఆఫ్ఘనిస్థాన్‌కి చెందిన పఠాన్‌లు, బలుచీస్థాన్ సైనికులు ఆవిడను గొప్పగా గౌరవించేవారు.
ఆవిడ కర్ర తీసుకుని నిలబడితే అంతటి బలాఢ్యులు కూడా పారిపోయేవారు.
ఆవిడ నా నుదుటను ముద్దాడింది. క్షణకాలంలో నాలో చైతన్యం కలిగించింది.
ఆ మాదిరిగా సాయిబాబా తనవద్దకు వచ్చేవారి నుండి డబ్బు డిమాండ్ చేసేవాడు.
మహారాజు డబ్బు తీసుకోవడాన్ని ఇష్టపడేవాడు కాదు.
అలాగే బాబాజాన్ ఎవరైనా డబ్బు ఇవ్వబోతే
ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించేది కాదు.
నారాయణ్ మహారాజ్. పొట్టిగా, సన్నగా వుండేవాడు.
ఖరీదైన బంగారపు నగలు, సిల్కు పట్టు వస్త్రాలు ధరించేవాడు.
ఆయన డబ్బు నేరుగా అడిగేవాడు కాదుగానీ,
ఆయన చుట్టుప్రక్కల ఉండేవారితో మాట్లాడుతూ మాటల్లో
డబ్బు యొక్క అవసరాన్ని తెలియజేసేవాడు.
తాజుద్దీన్ బాబా వీరందరికంటే భిన్నమైన వ్యక్తి,
నేడు ఆయన సమాధి దగ్గరకు వేలాదిమంది యాత్రికులు వెళ్తున్నారు.

నేను ఈ ఐదుగురు సద్గురువుల ఐదు లక్షణాలను పుణికి పుచ్చుకున్నాను.
వారే నన్ను దివి నుండి భువికి తీసుకొచ్చారు.
ఇక నా గురించి మీరు ప్రత్యేకంగా తెలుసుకోవాలి.
ఇది మీరు చేపట్టే కార్యక్రమాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది.
నాతో మండలివారు సుమారు 30 సంవత్సరాలు పైగా ఉంటున్నారు.
వారికి నాగురించి బాగా తెలుసు.
నాకు డబ్బుతో ఎలాంటి పనీ లేదు.
నేను మౌనం చేపట్టిన నాటి నుండీ నా చేతుల్తో ఎన్నడూ డబ్బులు ముట్టుకోలేదు.
మస్తులకీ, పేదవారికీ దక్షిణ ఇచ్చేటప్పుడు మాత్రం డబ్బు ముట్టుకున్నాను.
నా దగ్గర ఎన్నడూ డబ్బు ఉంచుకోలేదు.
ఆ మాటకొస్తే నాకంటూ ఆస్తి ఏమీ లేదు. నా దగ్గర ఉన్నదల్లా ప్రేమ.
ప్రేమతో ఎవరైనా ఎప్పుడైనా నగదు పంపిస్తే,
దాన్ని స్వీకరించి తిరిగి నా ప్రేమ ప్రసాదంగా నా పనిలో పనిచేసేవారికి ఇచ్చేస్తుంటాను.
నాకు డబ్బుతో పనేమీ లేదు. నేనెన్నడూ ఎవ్వరినీ డబ్బు అడగలేదు.
ఐతే, చాలాకాలంగా కొంతమంది వారంతటవారుగా ఎంతోకొంత పంపుతున్నారు.
ఈ మాదిరిగా సుమారు కోటి రూపాయిలు పైగా నా పేరున వచ్చి ఉంటుంది.
డబ్బు వున్నప్పుడు నా మండలికి మంచి భోజనం,
డబ్బు లేనప్పుడు, పచ్చడితోనే సరిపెట్టుకున్నారు.
అలాగే డబ్బులు ఉన్నప్పుడు ఆశ్రమాలు, స్కూళ్ళు, ఆసుపత్రులు ఏర్పాటు చేశాను.
నాకంటూ శాశ్వతంగా ఒక ఆశ్రమం లేదు.
నా ప్రేమికుని హృదయమే నా ఆశ్రమం.
డబ్బులు ఉన్నప్పుడు ఏదో ఒక పని చేపట్టడం,
అదే డబ్బు లేనప్పుడు చేతులు ముడుచుకుని కూర్చోవడం చాలా కాలంగా జరుగుతుంది.
కొంతమంది యోగుల మాదిరి సీటు క్రిందనుంచి లక్షల రూపాయిలు తీసేటువంటి మహత్యాలు నా దగ్గర ఏమీ లేవు.
ఎప్పుడైనా నాకు డబ్బు అవసరమైతే మెహెర్‌జీని,
నారిమన్‌ను అడుగుతాను. కొన్నిసార్లు నారాయణ్ మహారాజ్ మాదిరి
డొంకతిరుగుడుగా డబ్బు గురించి ప్రస్తావిస్తాను.
కొన్నిసార్లు నేను అడగకుండానే డబ్బు నా చేతికి అందుతుంది.
ఒకొక్కసారి ఎవరో ఒకరు కొన్ని రూపాయి నోట్లు నా పాదాల దగ్గర పెడతారు.
కొన్నిసార్లు వారెంత బ్రతిమలాడినా నేను వాటిని అంగీకరించను.
నా పేరుమీద ఈరోజు దాకా మెహెరాబాదులో గానీ,

మెహెరాజాదులో గానీ ఎలాంటి ఆస్తి పాస్తులూ లేవు.
మెహెరాబాద్‌లో వున్న నా భావి సమాధి మాత్రమే నా పేరున వుంది.
1927 ప్రాంతంలో ఇక్కడ ఆశ్రమ స్కూలు, ఆసుపత్రి, ధర్మశాల ఇత్యాదులతో చాలా బిజీగా వుండింది. ఇవన్నీ ఒక్కసారిగా మెహెరాబాద్‌లో మూసేసి టోకాకు బదిలీ చేశాను. అక్కడ నేను ఉపవాసం ఉన్నాను. ఆ సమయంలో మూడు అద్భుతాలు జరిగాయి. పేదవారు వారి నిత్యావసరాల కోసం టోకాకు అహ్మద్‌నగర్ నుండి వచ్చేవారు. నేను చాలాసార్లు ఉపవాసం ఉన్నాను. నా మండలి సభ్యుడు ప్లీడరును సుమారు మూడు సంవత్సరాలు కేవలం పాలు త్రాగి ఒక గదిలో ఉండాలని ఆదేశించాను. ఆ గది బయటకు రావడంగానీ, గదిలో చదవడం, రాయడం, ఇతరులతో మాట్లాడటం గానీ నిషేధించాను. కేవలం మంచినీరు త్రాగి రెండు మూడు నెలలపాటు ఉన్నాడతడు. టోకాలో నేను 51 రోజులు ఉపవాసం ఉన్నాను.
ఆ తర్వాత కొన్ని రోజులపాటు ఆరంజ్ జ్యూస్ త్రాగి ఉపవాసం ఉన్నాను.
నేను ఉపవాసం వదిలిపెట్టాక టోకా ఆశ్రమంలోని స్కూలు పిల్లలు
ఎంతో సంతోషించారు. నాకు కృష్ణుడి వేషం వేసి పల్లకిలో ఊరేగించారు.
అప్పటికే నా జీర్ణవ్యవస్థ బాగా శుష్కించింది. ప్రేగులు సున్నితంగా ఉన్నాయి.
అయినప్పటికీ నా మొహంలో చిరునవ్వులు తొణకలేదు.
నేను అవతారుడిని కదా. ఆ మాదిరిగా పల్లకిలో ఊరేగింపుతో
నా కడుపులో పేగులు కదిలి చాలా కాలం కడుపునొప్పితో బాధపడ్డాను.
నేను టోకాలో ఉన్న రోజుల్లోనే ఒక జైన్ మతస్థుడొచ్చాడు.
అతను భగవత్ సాక్షాత్కారం ఇప్పించమని కోరాడు.
నేను చెప్పింది చేయాలని షరతు విధించాను.
అందుకు అవసరమైతే తన ప్రాణాలను నా పాదాల దగ్గర ఉంచుతానన్నాడు.
నేను అతడిని ఆశ్రమం నిర్వహణ కోసం 10 వేల రూపాయలు ఇవ్వమన్నాను.
అందుకు ఎన్నో సాకులు చెప్పాడు. నేనన్నాను కదా, నీ ప్రాణాలు నా పాదాలు చెంత ఉంచుతానన్నావు, కేవలం 10 వేల రూపాయిలు ఇవ్వలేవు కదా అన్నాను.
అలాగే అక్కడుండగా ఒక యోగి వచ్చాడు. అతగాడు భగవత్ దర్శనం కోరాడు.
నేను అతడిని దగ్గర్లో వున్న చెట్టుక్రింద కూర్చుని ఆహారం తీసుకోకుండా
నేను తిరిగి చెప్పేదాకా కేవలం మంచినీరు త్రాగి ఉండమని ఆదేశించాను.
ఆ యోగి 7 రోజులు ఆ మాదిరిగా వున్నాడు.
8వ రోజున మారు మాట్లాడకుండా పారిపోతుండటం మండలివారు చూశారు.
మరో అంశం గురించి ప్రస్తావిస్తూ, బాబా ఇలా అన్నారు.

**– (సశేషం)**

# 1947 సెప్టెంబరు 18
# సూరత్‌లో మెహెర్‌బాబా సందేశం

నేను జొరాష్ట్రియన్ వంశంలో జన్మించాను.
మీలో చాలామంది పార్శీయులు మీ వంశంలో నేను ఒకనిగా
జన్మించానని మీరు చాలా ఆనందంగా వున్నారు.
ఈ రోజున మీ అందరితో ఇక్కడ వున్నందుకు నాకూ చాలా ఆనందంగా వుంది.
నాపట్ల మీకు గల ప్రేమ, భక్తి వల్ల నేను సూరత్‌కి వచ్చినందుకు ఆనందంగా
వుంది.
మా దేశం, మా వంశం, మా కులం, మా ఊరు అంటూ నేను మీ వంశీయుడిగా
వున్నందుకు మీరెంతో అదృష్టవంతులుగా భావించవచ్చు.
కానీ నాకు అవన్నీ అప్రధానం.
బాటసారి తాను నిర్దేశించుకున్న గమ్యం వైపు వెళ్ళేందుకు ప్రయత్నించాలి.
అంతేకాని దారిలో తనకు ఎదురైన చిన్నా చితక విషయాలపై గురిపెట్టి ఆవేశంగా
పలువురితో తగువులాడుకుంటూ
ముందుకు సాగడం అతని అవివేకానికి నిదర్శనమౌతుంది.
ఒక రహదారి చాలా ఎత్తుగా వుంది.
మరొకటి గుంటలతో నిండి వుంది.
మూడవ రోడ్డు నదీ ప్రవాహం వల్ల బాగా దెబ్బతిని వుందనుకుందాం.
అలాగే ఒకడు వేగంగా నడవగల్గుతాడు.
మరొకడు మెరుపు వేగంతో పరిగెత్త గల్గుతాడు.
మూడవ వాడు గజ ఈతగాడనుకుందాం!!
ఐతే, వీరందరికీ కావల్సింది వారి వారి గమ్యాన్ని చేరడమే ప్రధానం కదా!!
కుందేలు లాగా పరిగెత్తేవాడు నత్తలతో పోటీ పడేవానితో
జతకట్టాలనుకుంటాడా?
అన్ని సమస్యలకు ప్రధానం స్వార్థం.
స్వార్థం వల్లనే ఎంతటి గొప్ప వ్యక్తయినా జంతువులా ప్రవర్తిస్తాడు.
స్వార్థం విడనాడి, ప్రేమను ఆస్వాదించండి.
ప్రేమ, త్యాగానికి ప్రతీక. ప్రేమకు ఇవ్వడమే కానీ,
తిరిగి తీసుకోవాలనే ఆకాంక్ష వుండదు.

ప్రేమ ద్వారా సాధించలేనిది ఏమీ లేదు.
ఎంతటి త్యాగానికైనా ప్రేమ సిద్ధమౌతుంది.
నేను భగవంతుడను. అపరిమితుడను. అవ్యక్తుడను.
ఐనప్పటికీ, నేను నా ప్రేమికుల ప్రేమకు వశమౌతాను.
నిజమైన ప్రేమ ఎంతో మహత్తరమైంది.
నిజమైన ప్రేమతో సాధించలేనిది ఏమీ లేదు.
నిజమైన ప్రేమ అజరామరమైంది.
ఐతే, ఈ స్వచ్ఛమైన ప్రేమలో,
మాటల్లో, చేతల్లో, తలపులలో ఇసుమంత స్వార్థం తలెత్తకుండా జాగ్రత్తపడాలి.
ప్రేమ ఎప్పుడూ త్యాగాన్ని కోరుతుంది.
ఎలాగయితే వాతావరణంలో వెలుతురు – వేడి కలిసిమెలిసి వుంటాయో –
అదేమాదిరిగా
ప్రేమ – త్యాగం జంటగా వుంటాయి.
ఇది ఏ ఒక్క సందర్భానికో, వ్యక్తికో పరిమితం కాదు.
నిజమైన – స్వచ్ఛమైన ప్రేమను అలవరుచుకోండి.
దీనికి నిర్ణీత కాలపరిమితి ఏమీలేదు.
ఇప్పటికి జాప్యం జరిగిందన్న నియమం ఏదీ లేదు.
నిరంతరం ప్రసరించే కాంతి పుంజంలా, జీవిత చక్రభ్రమణంలా,
ప్రేమ నిర్విరామంగా వుంటుంది.
ఒక చిన్న వస్తువు – అతి పెద్దదిగా భావించవచ్చు.
ఒక పెద్ద వస్తువు – అతి చిన్నదిగానూ చూడొచ్చు.
ఏది ఏమైనా, ఆయా వస్తువుల్ని మనం కొలిచే విధానంపై ఆధారపడుతుంది.
ప్రేమ – త్యాగానికి కొలమానాలు లేవు.
ఇవి ఏ లెక్కల పుస్తకంలో రాసిపెట్టి లేవు.
నిరంతరం ప్రేమమయ జీవనం గడపాలనే ఆశయంతో గడపండి.
మీరెక్కడ వున్నా – అంటే ఇంట్లో వున్నా – ఆఫీసులో వున్నా, చిన్న వారితో వున్నా
గొప్ప వారితో వున్నా, పల్లెల్లో – పట్టణాల్లో, దేశంలో – ప్రపంచంలో ఏ
మారుమూల వున్నా ప్రేమ, నిస్వార్థ సేవ అలవరుచుకోండి
ఏదో ఒకరోజున నిత్యనూతనంగా, దేదీప్యమానంగా ప్రకాశించే
ఆ ప్రేమ జ్వాల జనించాలని ఆశీర్వదిస్తున్నాను.
ప్రతి ఒక్కరికీ నా ఆశీస్సులు
శెలవ్ అన్నారు మెహెర్‌బాబా.

# జీవిత సభ్యతం

**2014 సెప్టెంబర్ - అక్టోబరు నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | అక్టోబరు | పి. గంగారెడ్డి, నిజామాబాద్ | రూ. 1000.00 |
| | | **మొత్తం** | **రూ. 1000.00** |

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973. IFSC CODE: IOBA 0001732.**

**మా అడ్రస్:** ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,
ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500087
ఫోన్:99595-53218, **email: malladisukku@gmail.com**

# రాజాం, మిర్యాలగూడా సెంటర్‌ల వార్షికోత్సవాలు

శ్రీకాకుళం జిల్లాలోని రాజాం బాబా సెంటర్ 38వ వార్షికోత్సవాన్ని 2014 సెప్టెంబరు 21, ఉ.6.30 నుండి మధ్యాహ్నం 2 గంటల దాకా ఘనంగా నిర్వహించినట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడా బాబా సెంటర్ 9వ వార్షికోత్సవం అక్టోబరు 7న వైభంగా జరుపుకున్నటు శ్రీ గోపగాని ఒక ప్రకటనలో తెలిపారు.

# జీవిత సభ్యులు - సోషల్ ఆడిట్

అవతార్ మెహెర్‌బాబా సందేశాల వ్యాప్తికై అంకితమైన మాస పత్రిక మెహెర్‌బాబా. మీ బంధు, మిత్రులు చేత ఒక్కొక్కరు కనీసం ఒకరిద్దరినైనా సభ్యులుగా చేర్పించండి. మెహెర్‌బాబా నామవ్యాప్తికి కృషిచేయండి. మెహెర్‌బాబా పత్రిక ప్రారంభం నుండి సెప్టెంబరు 2014 వరకు జీవిత సభ్యత్వం చెల్లించినవారు మొత్తం 800 పైగా ఉన్నారు. జీవిత సభ్యుల వివరాలను సంబంధితులందరికీ తెలియజేసేలా జిల్లాలవారీగా ప్రతినెలా 2-3 జిల్లాల చొప్పున వీలువెంబడి ప్రచురించాలని నిర్ణయించడమైంది. తప్పొప్పులుంటే సరిదిద్దుకోవడానికి, సంపూర్ణ పారదర్శకత కోసం మేం చేసే ఈ ప్రయత్నంలో దయచేసి సహకరించవల్సింది. మరిన్ని వివరాలకు
ఫోన్: 99595 53218 లేదా malladisukku@gmail.com. తెలియజేయండి!!



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

సరే, ఆగస్టు 20వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర ప్రాంతంలో బాబావారి బస్సు ధులియా చేరింది. అప్పటికే ఛగన్ ఆ ఊరు చేరాడు.
కాలేమామ అక్కడే వున్న సంగతి పాఠకులకి తెలుసు.
బాబావారికి ఆ ఇద్దరూ ఘన స్వాగతం పలికారు.
బాబావారు వచ్చారన్న వార్త ఊళ్ళో పాక్కింది.
జనం తండోపతండాలుగా వచ్చారు. ప్రభువు దర్శనం చేసి తీరాల్సిందేనన్నారు.
అయ్యా! బాబావారు బాగా అలసిపోయారు,
అర్థం చేసుకోండి అని ఎంతగా చెప్పినా వినిపించుకోలేదు.
మీరు ప్రభువు దగ్గరే వుంటారు కాబట్టి మీకు మా తపన అర్థం కాదని నిష్ఠూరమాడారు.
ప్రేమికుల కోర్కెని ప్రభువు త్రోసిపుచ్చరు ఎప్పుడూ.
ఈ వేళ కూడా అంతే అయింది. బట్టలు మార్చుకొని వచ్చి, అందరికీ దర్శనమిచ్చారు.
ఆ వచ్చిన వారిలో ఏ ఒక్కరో ఇద్దరో బాబావారి దైవీశక్తిని తెలుసుకోగల అదృష్టవంతులు.
ఆ ఇద్దరి కోసమే నా ప్రజా దర్శన కార్యక్రమమని బాబావారే స్వయంగా అన్నారొకసారి.
వారెవరో ప్రభువుకి తెలుసు. ప్రభువు ఎవరో వాళ్ళకి తెలుసు.
ఇంతకంటే ఏమి కావాలి? అలా ఆ ప్రకారంగా, ఆగస్టు 20వ తేదీపై తెర పడింది.
మర్నాడు బాబావారు రమ్జూనీ, ఛగన్‌గారినీ నాసిక్ వెళ్ళమన్నారు.
వెంటనే వారిద్దరూ నాసిక్ దారిపట్టారు. ఇంతలో ఓ పెద్ద మనిషి వచ్చాడు.
వెంట కొడుకుని తీసుకువచ్చాడు. ఈయన పెద్ద మనిషి అంటే నిజంగా పెద్ద మనిషే. ధులియాలో జడ్జిగారు ఆయన. పేరు సావంత్.
ఈ యుగావతారునిపై గురి వుందో లేదో తెలియదు కానీ,
మెహెరుడు దైవీ స్వరూపుడన్న నమ్మకం వుంది. అందుకనే మనస్సులో మాట బయట పెట్టాడు. నేను జడ్జిని. అందరికీ న్యాయం చెప్తాను. కానీ నాకు ఎందుకో చెప్పలేనంత అసంతృప్తి. ఏదో కోల్పోయానన్న బాధ పట్టి కుదిపేస్తుంది. బ్రతుకు దుర్భరంగా వుందని వాపోయాడు. బాబావారు జడ్జిగారిని దిగులు పడవద్దన్నారు.

అసంతృప్తిలో పడి కొట్టుకొంటే సాధించేది ఏమీ లేదన్నారు. తృప్తి – అసంతృప్తుల మధ్య నిత్య పోరాటం తప్పదన్నారు. ఇదే మానవ జీవితమన్నారు.

దివ్యానందం గురించి చెప్పారు. దివ్యానందం ఎక్కడ వుందో, ఎక్కడ దొరుకుతుందో వివరించారు. ఆ దివ్యానుభూతికి ఏం చేయాలో తెలియజేశారు.

దివ్యానందం అన్ని చోట్లా వుందన్నారు. ఇక్కడ, అక్కడ అని లేదు ఎక్కడ చూసినా దొరుకుతుందన్నారు. యావత్తు విశ్వమంతా దివ్యానందంలో మునిగి తేలుతోంది అన్నారు. ఈ సృష్టిలో అసలు సిసలు అంటూ ఏదయినా వుంటే అది దివ్యానందం ఒక్కటేనన్నారు. ఈ దివ్యానందం అందరి సొత్తు కాదన్నారు. మామూలువాళ్ళకి దొరకదన్నారు. భౌతిక సుఖాల వెంట పరుగెడ్తారు మనుషులు. సిరి సంపదలకోసం వెంపర్లాడతారు. సంపద వుంటే చాలు ఇంకేం కావాలి సుఖపడవచ్చు అనుకొంటారు. అందుకనే ఏం చేస్తారు ఏదో ఒక్కటి సరిపోదు. ఇంకా కావాలి, ఇంకా మంచి సుఖం మా సొంతం కావాలని తపిస్తాడు మనిషి. కొత్త సుఖాల వేటలో పడతాడు.

కొత్త కొత్త సుఖాలని రుచి చూస్తాడు. కానీ ఈ ఆనందం ఎంతసేపు వుంటుంది. ఇవేమన్నా శాశ్వతమయినవా, కాదు కదా. అందుకనే మనిషికి తృప్తి, సంతృప్తి అనేది ఎప్పటికీ వుండవు అని బాబావారు తేల్చిచెప్పారు. ఈ సమస్య ఇప్పటిది కాదన్నారు. సృష్టి పుట్టినప్పటి నుంచీ వుందన్నారు. ప్రాపంచిక సుఖాల కోసం మనిషి కొట్టుకుపోతున్నాడు. యుగయుగాలుగా మనిషిగా పుట్టిన ప్రతిసారీ ఇదే తపన. కానీ ఆ దివ్యానందం దొరకటం లేదన్నారు. నిజమే కదా అనిపించింది మన జడ్జిగారికి. ఆయన స్వానుభవం కూడా ఇదే కదా! ఎంతగా ప్రయత్నించినా ఎదో వెలితి కనిపిస్తోంది జీవితంలో. దీనితో అసంతృప్తి పెరుగుతోంది. బాబావారికి నీ గోడు విన్నవించుకో అని మిత్రులు చెబితే సావంత్‌గారు ప్రభువు దర్శనానికి వచ్చాడు.

అతని అంతరంగం పరాత్పరుడికి తెలుసు కాబట్టి, ఆయనకి కాస్తంత ధైర్యం చెప్పారు. దిగులు పడకు, ధైర్యంగా వుండు అన్నారు 'దివ్యానందం ఎక్కడ దొరుకుతుందో నీకు తెలుసా, అని ప్రశ్నించారు. నేర విచారణ చేసి, చట్టప్రకారం న్యాయం చెప్పటమే వచ్చు మన జడ్జిగారికి. మరో సంగతి తెలీదు. అందుకనే బుర్ర అడ్డంగా వూపాడు. నాకు తెలియదు అని చెప్పకనే చెప్పాడు. బాబావారు మరో ప్రశ్న వేశారు.

యుగ యుగాలుగా ఎంతగా ప్రయత్నించినా మామూలు మనుషులకి దివ్యానందం దొరకటం లేదు కదా! మరి ఈ వైఫల్యంతో మనిషి ఏం చేయాలి? నిస్సహాయతతో కృంగిపోవాలా? అని ప్రశ్నించారు. ఈ సంగతి అలా వుంచు.

ఈ మాట చెప్పు ఎక్కడ వెదకాలంటావ్ – దివ్యానందం కోసం – అసలు సిసలు దివ్యానందం కోసం, అని అడిగారు. ఇదొక చిక్కు ప్రశ్న అనిపించింది మన జడ్జిగారికి. 'నాకేమి తెలుసు, మీరే చెప్పండి' అని మనస్సులోనే అనుకొన్నాడు.

బాబావారికేసి చూస్తూ కూర్చుండి పోయాడు.
ప్రశ్న వేయటం, సందేహ నివృతి చేయటం బాబావారికి కొత్త కాదు.
ఈ యావత్తు సృష్టిలో దివ్యానందం అనుభవించగలిగినది ఇద్దరంటే ఇద్దరే అన్నారు.
సద్గురువులకీ, అవతారపురుషులకి దివ్యానందం నిత్యానుభవమన్నారు.
ఆ పరమానందంలో తేలిపోతుంటారు వారు అన్నారు.
నీకు ఏదయినా కావల్సి వస్తే, ఏం చేస్తావు?
నీక్కావల్సిన వస్తువు ఎవరి దగ్గర వుంటే, వాళ్ళ దగ్గరకి వెడతావు.
నాకు కొంచెం ఇస్తావా అని అడుగుతావు. అవునా?
అలానే దివ్యానందం కావాలన్నా చేయాలి. దివ్యానందంలో తేలిపోతున్న వారిని ఆశ్రయించాలి. సేవించాలి.
దైవీ సాక్షాత్కారం పొందిన పరిపూర్ణ మహనీయులు అవతారుడు, సద్గురువు.
వీరొక్కరే నీకోర్కె తీర్చగలరు. అందుకని సద్గురువుల పంచనో, అవతారుని సన్నిధినో చేరు.
అనిర్వచనీయమైన దివ్యానందం సంప్రాప్తించేవరకూ వదలకు, కదలకు అని బాబావారు శెలవిచ్చారు.
కైవల్య ప్రాప్తికి సద్బాట ఇదే అంటూ దివ్యోపదేశం చేశారు.
దివ్యానుభూతికి అత్యుత్తమ మాధ్యమం, ఉత్తమ మార్గం కేవలం సద్గురువుల సాంగత్యమేనన్నారు.
సద్గురువు కృపతో, చిటికెలో దివ్యానందం ప్రాప్తిస్తుంది అన్నారు.
అయితే సద్గురువు కృప అడగగానే దొరకదన్నారు.
ఆ కృపకి అర్హులు కావాలి.
సద్గురువు చెంత వుండి, మనసా సేవించాలి.
అప్పుడే ప్రభువు కరుణిస్తాడు.
ప్రభువు కృప వుంటే దివ్యానుభూతి చిటికెలో వస్తుంది అని వివరించారు.
భగవత్ సాక్షాత్కారం అందరికీ దొరకదు. అది ఏకొద్ది మందికో లభిస్తుంది.
భగవత్ సాక్షాత్కార భాగ్యం పొందిన అందరూ ఒకే మాదిరిగా వుండరు.
ఈ మాటనే చెప్పారు బాబావారు.
సద్గురువులు, బ్రహ్మీభూతులు – భగవత్ సాక్షాత్కారం పొందిన అదృష్టవంతులు.
సద్గురువులనే సాలిక్‌లు అంటారు.
బ్రహ్మీభూతులే మజూబ్‌లు.
నిత్యం దైవానుభూతిలో వుంటారు వీరువురూ.
అయితే వీరు ఉభయులూ ఒక్కలా కనబడరు అని పేర్కొన్నారు.

సద్గురువులు చూడటానికి మామూలు మనుష్యులులాగా కనిపిస్తారు.
వేషభాషల్లో, మాట్లాడే పద్ధతిలో పెద్ద తేడా వుండదు.
అందరిలానే నిద్రపోతారు. ఆకలివేస్తే భోజనం నలుగురిలా చేస్తారు.
దాహం వేస్తే మంచినీళ్ళు త్రాగుతారు. అవసరమనిపిస్తే టీ తీసుకొంటారు.
మీరందరూ ఎలా వుంటారో అలానే వుంటారు –
భాషల్లో భోజనాది అలవాట్లలో సద్గురువులు.
మరి బ్రహ్మీభూతులు చిరిగిపోయిన గుడ్డల్లో, ముష్టి వాళ్ళలా కన్పిస్తారు.
ఒక్కోసారి ఒంటిమీద నూలిపోగు వుండదు.
అయినా వాళ్ళకి ఏమీ పట్టదు.
చుట్టురా మనుషులున్నారన్న ధ్యాస వుండదు సరికదా,
చూస్తున్నవాళ్ళు ఏమనుకుంటారో అన్న చింత వుండదు.
అందుకనే మురికిగా వున్నచోట హాయిగా కూర్చొని వెర్రి వెంగళప్పల్లా దర్శనమిస్తారు
బ్రహ్మీభూతులని బాబావారు పేర్కొన్నారు.
భారతదేశం వంటి సువిశాల దేశంలో సాధువుకీ, ఋషులకీ కొరతలేదు.
కాషాయ బట్టలు వేసుకొని, గెడ్డాలు పెంచుకొని,
కమండలం చేత బట్టిన ప్రతి వారూ గురువులేనా? ఇదొక ధర్మ సందేహం.
అలనాటి జడ్జి సావంత్‌గారికి వచ్చిందీ సందేహం.
ఇలనాటి మన అందరికీ నిత్యం ఎదురవుతున్న ప్రశ్న ఇదే.
అవతార పురుషుడు భౌతిక శరీరం చాలించిన తర్వాత గోదావరీ తీరం నుంచి
నర్మదా నది తీరం వరకూ మండపేట నుంచి శివపురి వరకూ ఎందరో
సద్గురువులు ప్రత్యక్షమయ్యారు.
మెహెర్ మౌనవాణి మానోట పలుకుతోందని కొందరు అంటే,
మీ కుండలిని శక్తిని మేల్కొల్ప గల దమ్ము మాకే వుందని మరికొందరు చెప్పుకొన్నారు.
కొందరు మెహెరుని పేరిట ధ్యాన మందిరాలు నెలకొల్పి
"రండి రారండి మా వద్దకి" అని పిలుస్తున్నారు.
ఇంకొందరయితే కొండ కోనల్లో, లోయల్లో విశ్వ ఆధ్యాత్మిక కేంద్రాలని నెలకొల్పి,
మా సద్గురువుగారి ప్రేమ వాహినిలో పునీతులుకండి అని ఆహ్వానిస్తున్నారు.
ఈ వెర్రి పోకడలని అరకట్టడమెలా?
ఆధ్యాత్మిక చింతన వ్యాపారంగా మారితే ఏం చేయాలి? ఈ ప్రశ్నలు ఇప్పటివి.
అయితే ఈ ప్రశ్నలకి బాబావారు అలనాడు ధులియా నగరంలోనే జవాబిచ్చారు.
సావంత్ జడ్జిగారి పుణ్యం అది.
ఇంతకీ బాబావారు ఏమన్నారు అంటే,

సాధువుల్లో కనిపించే ఓ లక్ష మందిలో అసలు సిసలు సాధుపుంగవుడు
ఒక్కడే వుంటాడు. అసలైన సాధువుని వెదికి పట్టుకో అన్నారు.
అతగాడికి ఓ పరీక్ష పెట్టు. నీ పరీక్షలో నెగ్గితే నీ గురువు నిస్సందేహంగా
అతడే అన్నారు. పరీక్ష ఎలా పెట్టాలో చెప్పారు.
ఆ సాధువుతో పరిచయం పెట్టుకో. అతగాడి దగ్గరకి వెళ్ళి,
అక్కడే అతని దగ్గరే వుండు. అలాచేస్తే నీకే తెలుస్తుంది
అతడు ఎటువంటివాడో అన్నారు. ఇంకోమాట శెలవిచ్చారు.
సాధువు ఫలానా ఫలానా ప్రకారం వుండాలని నీ మనస్సుకి అనిపిస్తుంది కదా.
మరి అంచనాల మేరకి అతగాడు వుంటే సరి. లేకపోతే, గోవిందా చెప్పేయి అన్నారు.
ఈ పరీక్షలు, ఈ అంచనాలు గందరగోళంగా వున్నాయనుకొంటున్నారా
పాఠకమహాశయా! తప్పేమీ లేదు.
ఎందుకంటే మనకి అలా అనిపిస్తుందని బాబావారికి తెలియకపోతే కదా.
అందుకనే మనకి అర్ధమయ్యే మరో సంగతి చెప్పారు.
అది రెండు గ్లాసుల కథ. రెండు గ్లాసులు తీసుకోండి. రెండింటి నిండా నీళ్ళునింపండి.
ఓ గ్లాసులో చిటికెడు ఉప్పు వేయండి.
ఇప్పుడు రెండు గ్లాసులనీ నలుగురి ముందు పెట్టి,
ఏ గ్లాసులో ఉప్పు నీళ్ళున్నాయో చెప్పమనండి.
అప్పుడు ఎవరైనా ఏం చెప్తారు! కాసిని నీళ్ళు నాలికపై వేసుకొంటారు.
అలానే ఎవరు కపట సాధువు, ఎవరు అసలు సద్గురువు తెలుసుకోవాలి అని అంటే
వాళ్ళ సన్నిహితంగా మెలగాలి అని చెప్పారు.
బాబా ఉవాచ వింటున్నవారికి ఓ చొప్పదంటు ప్రశ్న ఎదురైంది.
తడుముకోకుండా బాబావారిని అడిగాడు.
మీరు చెప్పిందే బాగుంది బాబా.
కాశీ సాధువులతో, సద్గురువులతో వుండాలని మాకు అనిపించాలి కదా.
అసలు ఈ కోరిక పుడితేనే కదా సాధువుల సాంగత్యం కోసం ప్రయత్నించేది
అని ప్రశ్నించాడు. రామాయణం అంతా సాంతం విని సీత రాముడికి
ఏమవుతుందని అడిగారట ఒకరు. అలా వుంది మన మిత్రుడి ప్రశ్న.
ఇంత వరకూ బాబావారు చెప్పింది ఏమిటి? కోర్కెలు అరికట్టండి.
దివ్యానందం కోసం తపించండి.
సద్గురువుల కృప వుంటే మీ కోర్కె తీరుతుంది.
కాబట్టి సద్గురువులనాశ్రయించండని కదా బాబావారు చెప్పింది.
ఈ మాటనే మళ్ళీ సావధానంగా చెప్పారు.

దివ్యానందం కోసం పరితపిస్తేనే సద్గురువులని కలిసే మహదవకాశం లభిస్తుంది అన్నారు. నేను చెప్పినట్లు మీ కోర్కె తీరుతుంది అన్నారు. మన జడ్జి సావంత్‌గారికి కొంచెం కొంచెంగా జ్ఞానోదయం అవుతోంది. సందేహాలు మాయమవుతున్నాయి. కానీ ఇంకా ఏదో అడగాలని అనిపిస్తోంది. ఆ మూగ వేదనని మాటల్లో పెట్టడం చేతకావటంలేదు. జడ్జిగారు ధర్మసందేహమే ఇంకొకరికి వచ్చినట్లుంది ఆయన తపీమని అడిగేశాడు. దైవ చింతన వుంది నాబోటి వాళ్ళకి. కానీ అది గాఢంగా వుందని చెప్పలేను. దివ్యానందం పొందాలన్న కోరిక కూడా గట్టిగా వుందనీ అనలేను. మరి అటువంటప్పుడు సద్గురువులని కలిసే మహదవకాశం మాకు ఎలా దొరుకుతుంది బాబా అని ప్రశ్నించాడు. నీ సంస్కారాలని బట్టి, నీ అదృష్టం వుంటుందని బాబావారు స్పష్టం చేశారు. భగవదైక్యం ప్రతి ప్రాణికీ లభిస్తుంది. కానీ ఆ వర సిద్ధికి కొన్ని అనుభవాలు తప్పని సరి. ఇవి మంచివి కావచ్చు, చెడ్డవి కావచ్చు.

మంచి – చెడు అనుభవాలు ఓ క్రమంలో అంచెలు అంచెలుగా వస్తాయి. ఆధ్యాత్మిక మార్గంలో పైకి తీసుకువెడతాయి. ఈ మాటనే సూచనప్రాయంగా చెప్తూ, బాబావారు ఏమన్నారంటే, ఒక వ్యక్తికి భగవంతుని చింతన లేదు.

బ్రహ్మైక్యం వల్ల లభించే దివ్యానందం కూడా అతనికి పట్టదు.

కానీ నిరుపేద. చూడగానే మనస్సు కరుగుతుంది. దానం చేస్తాడు. అది మంచిపని. దానం వల్ల కష్టాల్లో వున్నవారికి సాయపడాలన్న దయాగుణం వల్ల అతగాడికి మేలు జరుగుతుంది. ఆధ్యాత్మికంగా ఎదుగుతాడు. ఇలా చేస్తున్న ఉద్దర సాయం వల్ల, దయా స్వభావం వల్ల దివ్యానందం కావాలన్న కోరిక పుడుతుంది ఒక రోజుకి. గుండెలోతుల్లోంచి పైకి వస్తుంది. ఎటువంటి ప్రేరణ వుండదు.

హెచ్చరికా వుండదు. ఇదిగో నీకు దివ్యానందం పట్ల ఆకాంక్ష పుడుతోంది అని చెప్పి రాదు ఆ శుభసమయం. అకస్మాత్తుగా వూడిపడుతుంది. కుదిపేస్తుంది.

అంతే సద్గురువుకేసి అడుగు వేస్తాడు మనిషి. ఆది మూలానికి మారు పేరయిన సద్గురువు శుశ్రూషలో సంప్రాప్తిస్తుంది దివ్యానందం. ఇది సుదీర్ఘ జీవనయానంలో ఆఖరి మజలి. అయితే ఈ మజిలీకి మనిషి ఓ పట్టాన చేరలేడని బాబావారు స్పష్టంచేశారు. దివ్యానుభూతిని ఆకాంక్ష గల స్థితిని చేరటం ఆషామాషీ కాదన్నారు. ఎన్నో సంస్కారాల అడ్డుగోడల్ని దాటాల్సి వుంటుందన్నారు. అన్ని సంస్కారాలు మంచివి కావు. అలా అని అన్నీ చెడ్డవీ కావు. రెండు రకాల సంస్కారాలు ఎదురవుతాయని ఒకటి తర్వాత మరొకటి తరుముకొంటూ వస్తాయని చెప్పారు.

ఈ అనుభవాల అనుభూతుల దొంతరని దాటాలి ప్రతివారూ అని బాబావారు వివరించారు. అసలు సిసలైన దివ్యానందం పట్ల గురి కుదరాలన్నా, ఇందుకు మనస్సు రెడీ కావాలన్నా, సంస్కారాల ప్రక్రియ తప్పదన్నారు.

సుఖం – దుఖం, పాపం – పుణ్యం, మంచి – చెడు అంటూ ఏవీ లేవన్నారు.
ఇవన్నీ మిధ్య. ఆధ్యాత్మిక మార్గం మెట్లు ఇవి.
ఆధ్యాత్మికోన్నతికి ఈ మెట్లు ఎక్కి తీరాలి ఎవరైనాసరే.
ఈ ఆధ్యాత్మిక ప్రయాణం గతిని దిశని మార్చగలది సద్గురువు ఒక్కరే అని
బాబావారు స్పష్టంచేశారు. సంస్కారాలనీ, అనుభవాల దొంతరనీ
పూర్తిగా తుడిచిపెట్టగలదీ సద్గురువేనని పేర్కొన్నారు.
ఈ గత జల సేతుబంధనం వున్నంతసేపూ బ్రహ్మైక్యం దొరికే అవకాశంలేదన్నారు.
సంస్కారాల బంధం నుంచి విముక్తి చేయగలది సద్గురువు ఒక్కరే,
అందువల్లనే సద్గురువు సంస్కారాలలోకి వస్తే చాలు జీవనయానపు గమ్యమే
మారిపోతుంది మనిషికి అని చెప్పారు.
నీళ్ళు ఎక్కడ పడతాయో చెప్పే వ్యక్తులతో సద్గురువులని పోల్చారు బాబావారు.
నీళ్ళు ఎక్కడ పడతాయో చెప్పగల శక్తి అందరి సొత్తూ కాదు.
అది కొందరి ప్రత్యేక శక్తి. అటువంటివారిని ఇంగ్లీషులో "వాటర్ – డివైనర్"లని
అంటారు. అంటే వాళ్ళకి ఏదో అతీంద్రియ శక్తి వుందని,
అందువల్లనే నీళ్ళు ఎక్కడ పడగలవో వాళ్ళు చెప్పగలరనీ అందరి నమ్మకం వీళ్ళని
ఐదు రకాలుగా వర్గీకరించారు బాబావారు.
నీరు ఎక్కడ పడుతుందో చెప్పగలవారు, అటువంటి వ్యక్తులను ఎరిగినవారు,
బోరింగ్ మిషీన్ వాడేవారు, బావిని త్రవ్వేవారు,
మంచినీళ్ళు కావాలి అంటే బావి కోసం వెదికేవారు – ఇలా ఐదు రకాలు.
"నీళ్ళు – శక్తి" మనుష్యులు అని బాబావారు వ్యాఖ్యానించారు.
ఆధ్యాత్మిక జీవితంలో నీరు కోసం వెదకడమంటే,
భగవత్ ప్రేమ కోసం వెదకడంతో సరి అన్నారు.
ఈ అద్భుత శక్తి సద్గురువులదీ, బ్రహ్మీభూతులదీ అన్నారు.
భగవత్ప్రేమ ఎక్కడ దొరుకుతుందో వీరికి తెలుసు.
వీరిని ఆశ్రయిస్తే, గమ్యం చేరుస్తారు అన్నారు.
ఇహ రెండో వర్గం – సద్గురువు శిష్యులు, ప్రేమికులు,
సద్గురువు ఆజ్ఞ ప్రకారం నడుచుకొంటారు.
వీళ్ళు అదే భగవత్ప్రేమ పొందుతారు.
వాళ్ళు మూడో వర్గానికి వస్తే,
నీళ్ళు ఎక్కడ పడతాయో తెలీక బోర్‌మెషీన్‌ని ఆశ్రయించేవాళ్ళు.
ఆధ్యాత్మిక ప్రపంచ మెషీన్ అంటే మెదడు.
బుర్రకి పదును పెట్టి, తమ తెలివితేటలతో,

భగవత్ ప్రేమనీ తెలుసుకొనే ప్రయత్నిస్తారు ఈ వర్గం.
ఇంకొందరున్నారు – తూర్పు, దక్షిణం తెలీనివారు.
వీళ్ళకి నీళ్ళు ఎక్కడ పడతాయో తెలియదు కాబట్టి,
నేలని పరీక్షించరు సరికదా ఎక్కడ పడితే అక్కడ బోరు వేయిస్తారు.
నీళ్ళు పడితే నా అదృష్టం, పడకపోతే నీ ఖర్మం – ఇదీ వీరి తంతు.
వాళ్ళలాగా కొందరు ఒక గురువునే నమ్మరు. మాటి మాటికీ గురువును మారుస్తారు.
ఇహ కొంతమంది వున్నారు. వాళ్ళు నీళ్ళు ఎక్కడ పడతాయో పట్టించుకోరు.
బావి కనపడ్డాకే, గొంతు తడుపుకొంటారు. అంటే వీళ్ళకి నీళ్ళు కావాలి కానీ,
అందుకోసం ఏమాత్రం శ్రమపడరు.
కాబట్టి, భగవత్ ప్రేమ, జ్ఞానం కావాలి
అంటే, సద్గురువునో, బ్రహ్మీభూతుడినో వెదికి పట్టుకోండి.
వదలకుండా అంటిపెట్టుకొని వుండండి.
వాటర్ డివైనర్ నీళ్ళు పడే చోటుని అవలీలగా చూపించినట్లు,
ఈ ఆధ్యాత్మిక వాటర్ డివైనర్‌లు ప్రేమ పయోనిధి దగ్గరకి చేరుస్తారు మిమ్మల్ని అని
బాబావారు చెప్పారు. మన జడ్జిగారికి సందేహ నివృత్తి అయింది.
ఇహ శలవు బాబా, ఇంటి దారిపడ్తాను అని ఆయన అంటుంటే,
ఇంకొకరు ఎవరో యోగ సాధన గురించి ప్రశ్నించారు.
యోగ సాధన వల్ల లాభం వుంటుందా అని ప్రశ్నించారు.
యోగ సాధన మంచిదేనన్నారు బాబా. యోగ మత్తెకిస్తుంది అన్నారు.
ఆ మత్తుని మద్యం మత్తుతో పోల్చారు. మధ్యపానం చేసిన వ్యక్తి ఆలోచనలకి అర్థం
పర్థం వుండదు అన్నారు. యోగ సాధన మత్తు వల్ల కూడా ఇంతేనని చెప్పకనే
చెప్పారు. మనిషికి కావాల్సింది భగవత్ప్రేమ. ఆ ప్రేమ కోసం తపించాలి.
ప్రేమ దాహం తీర్చమని భగవంతుడిని అర్థించాలి అనుక్షణం. ఓ దేవదేవా! నీ దర్శన
భాగ్యమెప్పుడయ్యా! కరుణించవయ్యా అని ఆర్తితో మొరపెట్టుకోవాలి.
అదొకరకయియిన దాహం. ఆ దప్పిక తీరాలీ అంటే, భగవత్ప్రేమలో పడాలి
అని బాబావారు శెలవిచ్చారు. బాబావారికి ధులియా నచ్చింది.
మంచి జాగా వెదకండి, పర్ణశాల వేసుకొని ఇక్కడే వుంటా కొంతకాలం అన్నారు.
గరుడ్ అన్న ఓ ఆసామి స్థలం నచ్చింది. ఆ మాట విని గరుడ్ పొంగిపోయాడు.
ప్రభుసేవకి నేను సహితం ఓ సమిధనవుతానన్నాడు. పాకలేసేపని కాలేమామది
అన్నారు బాబా. రోజూ ఎందరో బాబావారి దర్శనం చేసుకొంటున్నారు.
ప్రభు సందేశం వింటున్నారు. ప్రభు నామ గానం చేస్తున్నారు.

**– (సశేషం)**

# సూరత్ సహవాస్

- బి. కృష్ణయ్య,
సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (రిటైర్డ్)



అవతార్ మెహెర్‌బాబా గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ పట్టణంలో 1947 సెప్టెంబరు 18, 19 తేదీలలో స్థానికంగా గల పార్శీ ధర్మశాలలో ప్రజాదర్శనం ఇచ్చారు. సూరత్‌లో వుండే బాబా ప్రేమికుడు మానిక్ మెహెతా ముందుగా బాబా అనుమతి తీసుకుని ఈ దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశాడు. ఆనాడు మెహెరాబాద్ నుండి బాబా మండలి సభ్యులుతో పాటు పూణే, ముంబాయిల నుండి కూడా ఎందరో బాబా ప్రేమికులు సూరత్ బాబావారి ప్రజా దర్శన కార్యక్రమానికి హాజరయ్యారు.
విశేషం ఏమంటే బాబా ప్రేమికులతో పాటు,
ఆనాడు బాబావారిని వ్యతిరేకించే కొంతమంది పార్శీ కుర్రకారు కూడా
ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెహెర్‌బాబా తన ప్రేమికులను ఉద్దేశించి
ఒక విశేషమైన సందేశాన్ని ఇచ్చారు.
బాబావారిచ్చిన ప్రేమ సందేశం ఇంగ్లీషులో వుంది.
ఆ సందేశ స్వేచ్ఛానువాదాన్ని ఈ సంచికలో ప్రత్యేకంగా
మెహెర్‌బాబా పాఠకుల కోసం 17, 18 పేజీలలో అందిస్తున్నాం.
దయచేసి పరిశీలించండి.

*****

మెహెర్‌బాబా 1914 లో సూరత్‌లో పర్యటించారు. ఆ మాదిరిగా అవతారుడు ఈ ప్రముఖ ఆధ్యాత్మిక నగరాన్ని సందర్శించి నూరు సంవత్సరాలు నిండిన సందర్భంగా 2014 సెప్టెంబరు 18, 19 తేదీలలో ప్రత్యేకంగా సూరత్ నగరంలో రెండు రోజుల బాబా సహవాస్ ఏర్పాటు చేశారు. ఆనాటి మధుర స్మృతులు మరోమారు గుర్తుకు చేసుకున్నారు. మరో విశేషం ఏమంటే సూరత్ సహవాస్ కార్యక్రమానికి నడుం బిగించింది గుజరాతీయులు కాదు. ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా డెహ్రాడూన్, వారణాసి, ఉత్తరకాశీలలో ఇంతవరకూ బాబా సహవాస్‌లకు రూపకల్పన చేసిన డాక్టర్ నరేంద్ర ప్రసాద్, హైదరాబాద్, సూరత్ సహవాస్ ఏర్పాటులో కూడా

కీలక పాత్ర పోషించారు. ఈ సహవాస్‌లో తెలుగువారు
సుమారు 200 మంది పాల్గొన్నారు.
సూరత్ బాబా సెంటర్ అధ్యక్షులు రజనీకాంత్. ఎ. మిస్త్రీ ఆయన కుటుంబ సభ్యులు
విచ్చేసిన సహవాసీలందరికీ విశేష సేవలందించారు.
ఈ వేడుకలకు ముంబాయి, పూణే, నవసారీ, హమీర్‌పూర్, డెహ్రాడూన్, నాగ్‌పూర్‌ల
నుండి బాబా ప్రేమికులు హాజరయ్యారు.
సహవాస్ తొలిరోజున సెప్టెంబరు 18న, ట్రస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్
సప్తవర్ణ పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు.
అనంతరం ఎత్తైన రెండు తెల్లని గుర్రాలు
నాలుగు చక్రాల బగ్గీపై అవతారుని చిత్రపటంతో నగర సంకీర్తన జరిగింది.
అనంతరం రజనీకాంత్ మిస్త్రీ హిందీలో చేసిన
స్వాగతోపన్యాసం బాబా ప్రేమికులను ఆలోచింపజేసింది.
సూరత్‌కు సంబంధించి ఎన్నో విషయాలను రజనీకాంత్ మిస్త్రీ
తన సుదీర్ఘ ప్రసంగంలో ఉటంకించారు.
సూరత్‌లో అవతారుని దివ్యదర్శన కార్యక్రమం ఏర్పాటుతోపాటు
శ్రీకృష్ణావతారం నుండి సూరత్‌కు గల ప్రాముఖ్యతను ఆయన వివరించారు.
సూరత్ ఒక చారిత్రాత్మక నగరం అన్నారు.
గొప్ప వాణిజ్య కేంద్రం అన్నారు.
అలాగే, భయంకరమైన ప్లేగు, తీవ్ర తుఫాన్లు, అగ్ని ప్రమాదాలను
ధైర్యంగా ఎదుర్కొన్న నగరమని వర్ణించారు.
సూరత్ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా చెబుతూ
భగవాన్ శ్రీకృష్ణుడు మధుర నుండి ఆవుల మందతో ఇటుగా ద్వారక వెళ్ళాడని,
అందుకు గుర్తుగా ఆవుల గిట్టెల గుర్తులు గల **'గాయ్ పగ్‌లా'** ప్రాంతాన్ని
నేటికీ భక్తులు దర్శించుకుంటున్నారన్నారు.
గతంలో మెహెర్‌బాబా తాను
ఛత్రపతి శివాజీగా అవతరించారన్నారు.
17వ శతాబ్దంలో చత్రపతి శివాజీ సూరత్‌పై 7సార్లు దండయాత్ర చేశారు.
అలాగే బాబా తండ్రి షెరియార్జీ కూడా
ముంబాయి నుండి కరాచీ వెళ్తూ పలుమార్లు సూరత్‌లో బస చేశారన్నారు.
పూణేలోని హజ్రత్ బాబాజాన్ మెహెర్‌బాబా భృకిటిని ముద్దాడిన
తొలిరోజుల్లో బాబా సూరత్‌కు దగ్గర్లోని నారగోల్ అనే గ్రామ పాఠశాలలో
కొన్ని నెలలు టీచర్‌గా పనిచేశారని మిస్త్రీ చెప్పారు.



1947 సెప్టెంబరు 18న బాబా సమక్షంలో

ఆ పిదప పలుమార్లు బాబా సూరత్ పరిసరాలలోని
పలు ప్రాంతాలు సందర్శించిన వైనాన్ని వివరించారు.
1914 జూలై 4న బరూచ్ వైపు వెడుతూ
సూరత్‌లోని పార్శీ ధర్మశాలలో బాబా బస చేశారన్నారు.
అలాగే, 1923లో బాబా తన స్త్రీ మండలితో క్వెట్టా
నుండి అహ్మదాబాద్ కాలి నడకన వెళ్తూ సూరత్ సందర్శించారన్నారు.
1935 జూన్ 23న ఏకాంతవాస సమయంలో మౌంట్ ఆబూ నుండి సూరత్‌కు
విచ్చేసి మండలివారితో కలిసి స్థానిక డాక్ బంగళాలో బాబా బస చేశారు.
వీరందరితో కలిసి సూరత్‌కు దగ్గర్లోనే వున్న హర్బారీ సరస్సుకు వెళ్ళారు.
ఆ రోజుల్లో మన్మాడ్ నుండి అహ్మదాబాద్ వైపు రైలులో వెళ్ళదల్చినప్పుడు
సూరత్‌లో రైలు మారవల్సివచ్చేది.
కాగా, సూరత్ స్టేషన్‌లో కొన్ని గంటలు ఆగేవారు. మన్మాడ్ నుండి
తాప్తివాలీ రైలు ప్యాసెంజర్ ద్వారా బాబా తరచు ప్రయాణించారు.
ఒక సందర్భంలో అలా సూరత్‌లో రైలు ఆగినప్పుడు,
రైలు దిగుతూనే హుటాహుటిన మండలి సభ్యుడైన రమ్జూతో
మెహెర్‌బాబా రైల్వే స్టేషన్ బయటకు వెళ్ళిపోయారు.
సూరత్‌లో బజారు వైపు వడివడిగా నడిచి

18 సంవత్సరాల వయసున్న ఒక యువకుడిని చూసి బాబా ఆగారు.
ఆ కుర్రవాడు ఉద్యోగార్థం సూరత్ వచ్చాడు.
చలి జ్వరంతో వణికి పోతున్నాడు.
చాలా దీనస్థితిలో వున్నాడతను.
జేబుల్లో డబ్బు లేదు.
మంచి ఆకలితో వున్నాడు.
బాబా అతడికి కడుపునిండా భోజనం పెట్టించి,
తిరిగి స్వగ్రామంలోని తల్లితండ్రుల దగ్గరకు వెళ్ళడానికి తగిన డబ్బులిచ్చి
పంపమని రమ్జూకి పురమాయించారు.
ఎందుకు బాబా రైలు దిగి అంత వేగంగా నగరంలోకి వెళ్ళారోనన్న
సంగతి మండలివారికి అప్పుడు అర్థమయ్యింది.
తిరిగి1956 జనవరిలో బాబా నవసారీలో ప్రజా దర్శనం ఇచ్చారు.
అ మర్నాడు ఉదయం 7 గంటలకు
నవసారీ నుండి బాజవా గ్రామానికి వెళ్ళారు.
ఆ సమయంలో బాబా ప్రయాణిస్తున్న రైలు
సూరత్ స్టేషన్‌కు రాగానే బాబాను దర్శించుకోడానికి
జనసమూహం పెద్ద ఎత్తున గుమ్మిగూడారు.
అప్పటికే ఆ రైలు ఎంతో అలస్యంగా నడుస్తోంది.
బాబా దర్శనానికై రైలుస్టేషన్‌లో ఎందరో వేచి వుండడంతో
రైలు బయలుదేరడం ఇంకా ఆలస్యమయ్యింది.
దాంతో రైల్వే గార్డు బాబా దగ్గరకొచ్చి
రైలును కదలనివ్వమంటారా అని బాబా అనుమతి కోరాడు.
బాబావారు చిరునవ్వుతో అంగీకరించారని మిస్త్రీ చెప్పారు.
ఆ రైలు ప్రయాణంలో బాబాతోపాటు
సూరత్, బొంబాయి, నవసారీ ప్రేమికులు కూడా ప్రయాణించారు.
వీరిలో కొందరు బాబాకు ఇష్టమైన భజనలు చేశారు.
సూరత్‌కు చెందిన రవికాంత్ రావత్
బాబాకు ఆనాటి దిన పత్రికలలో వచ్చిన వార్తలు, హాస్య కథలు చెప్పి నవ్వించేవాడు.
ఒక సందర్భంలో ఒకదాని తర్వాత మరో ఛలోక్తి వినిపిస్తుంటే
నేను తిరిగి 700 సంవత్సరాల తర్వాత వస్తాను.
ఆ మిగిలిన శేషం అప్పుడు వింటానని రవికాంత్ రావత్‌తో
బాబా చమత్కరించారని మిస్త్రీ తన సుదీర్ఘ కీలక ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో డా. నరేంద్ర ప్రసాద్, డా॥ దిగంబర్ గాడేకర్, ప్రతాప్ ఆహిర్, శ్రీమతి శివనాగేశ్వరి తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు.
బి. రామకృష్ణయ్య రెండ్రోజుల సహవాస్‌ను కడు సమర్థవంతంగా నిర్వహించారు.
మెహెర్‌బాబా దగ్గరకు కోరికలతో వచ్చేవారు
తీరా వారి వంతు బాబా దర్శన సమయం వచ్చే సరికి
వారు బాబాను ఏం అడగాలో మరచిపోతారని బాబా ప్రేమికులు డా॥ దూబే, ఇండోర్ తన ప్రసంగంలో అన్నారు. సూరత్‌లో బాబా నిర్వహించిన మస్తుల కార్యక్రమాల గురించి శ్రీ పి.సి. నిగమ్, హమీర్‌పూర్ తెలిపారు. బాబా గుజరాతీలో హారతిని వ్రాయించారు. మనసారీ మాయి గుజరాత్‌కు చెందినదే!
బాబావారు ఎన్నో పాటలు గుజరాతీ భాషలో రాశారని నిగమ్ అన్నారు.
సహవాస్ ముగింపు రోజున, రజనీకాంత్ మిస్త్రీ తన కుటుంబంలోని
40 మంది సభ్యులతో, కోడళ్ళు, మనుమరాళ్ళతో నిర్వహించిన దాండియా నృత్యం సహవాసీలకు కొంతకాలంపాటు గుర్తుండిపోయేలా వుంది.
సూరత్ బాబా సెంటరు తరఫున రజనీజీ సహవాసీలందరికీ
జ్ఞాపికగా మెహెర్‌బాబా చిత్రపటం ప్రేమగా అందజేశారు.

**1947 సెప్టెంబరు 18న మెహెర్‌బాబా ఇచ్చిన**

**ప్రేమ సందేశం ఈ సంచికలో 18, 19 పేజీలలో పరిశీలించండి.**

# భగవద్వచనం




**ఈ శీర్షిక త్వరలో ప్రారంభించనున్నాం!!**

భగవద్వచనం గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవమని మెహెర్‌బాబా పలుమార్లు తన ప్రేమికులను ఆదేశించారు. గత అవతారకాలంలో తెలియజేయని అనేక ఆధ్యాత్మిక విషయాలు ఈ గ్రంథంలో వివరించినట్లు మెహెర్‌బాబా పేర్కొన్నారు. ఒరిజినల్ ప్రతి ఇంగ్లీషులో వుంది. మెహెర్‌బాబా పాఠకుల కోసం ప్రత్యేకంగా, సరళమైన, వ్యావహారిక తెలుగులో అనువాదంలో భగవద్వచనం అందించాలని సంకల్పించాం!! త్వరలో ఈ శీర్షిక ప్రారంభించనున్నాం!!



# సావక్ కొత్వాల్

సావక్ కొత్వాల్ 1930వ దశకంలోనే అవతారుడి దరి చేరాడు. ఆ రోజుల్లో అతను ముంబాయిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్యాషియర్‌గా పని చేశాడు. అదే బ్యాంక్‌లో ఏజెంట్‌గా ప్రమోషన్ ఆర్డర్ చేతికందిన రోజునే ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి, బాబా చెంతకు చేరి శాశ్వత సభ్యునిగా కడదాకా ఉండిపోయిన ధన్యజీవి. అవతారుని సేవలో సావక్ సేద తీరిన తీరుని మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేకంగా ఈ సంచికలో అందిస్తున్నాం. బాబా మండలి సభ్యుడు శ్రీ బాలనాటు 1987లో సావక్‌జీతో మాటామంతీగా ఆయన వివరాలు సేకరించి Glimpses of the God-Man, Vol. V., లో ప్రచురించాడు. ఆ విశేషాలకు స్వేచ్ఛానువాదమే మా ఈ రచన. దయచేసి పరిశీలించండి. స్పందించగలరు.

*****

సావక్ మధ్యతరగతి కుటుంబీకుడు.
ముంబాయిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్యాషియర్‌గా పనిచేశాడు.
23 సంవత్సరాల వయస్సులో తన స్నేహితురాలు నర్గీస్‌తో ప్రేమలో పడ్డాడు.
అప్పుడు ఆమె వయస్సు 19.
గొప్ప ధనవంతుల బిడ్డ.
వీరిద్దరి మధ్య ఆర్థిక పరంగా పెద్ద అగాధమే వుంది.
సావక్‌తో వివాహానికి ఆమె తండ్రి ససేమిరా అంగీకరించ లేదు.
అతనితో ఆమె జీవితం సుఖంగా వుండదని నర్గీస్ తల్లితండ్రుల అభిప్రాయం.
ఏమైనప్పటికీ నర్గీస్ మాటే చెల్లింది.
ఇంట్లో పెద్దలను ఎదిరించి, వారిని ఒప్పించి సావక్‌ను ఆమె పెళ్ళి చేసుకుంది.
ఆనాడు స్థానిక పార్శీయుల కుటుంబంలో ఇది గొప్ప చర్చనియాంశమయ్యింది.
పెళ్ళయిన కొత్తల్లో చాలాకాలం సావక్ నర్గీస్‌లు ఆనందంగా చాలాకాలం గడిపారు.
కానీ పెళ్ళయిన అనతికాలంలోనే సావక్ మనస్సు ఆధ్యాత్మికతవైపు మళ్ళింది.
ఆఫీసు పని అయిపోగానే తిన్నగా ఇంటికి వెళ్ళకుండా సన్యాసుల్ని, సాధువుల్ని కలుస్తూ, వారికి తన జీతంలో నుండి ఎంతోకొంత సహాయం అందించేవాడు.

క్రమేణా ఈ ఆధ్యాత్మిక చింతన అతనిలో అధికమయ్యింది.
ఆతని అదృష్టంకొద్దీ ఆ దరిమలా సద్గురువులు - ఉపాసనీ మహారాజ్,
హజరత్ బాబాజాన్, నారాయణ్ మహారాజ్‌ల దర్శనం లభించింది.
గుజరాతీ భాషలో వున్న ఉపాసనీ మహారాజ్ జీవిత చరిత్ర- **'సాకోరి నా సద్గురు'**
చదువుతుంటే ఆ పుస్తకంలో సావక్ తొలిసారిగా మెహెర్‌బాబా పేరు తెలుసుకున్నాడు.
అలాగే ఒకరోజున పూణేలోని హజరత్ బాబాజాన్ దగ్గరున్నప్పుడు అక్కడున్న
ఒక వ్యక్తి ద్వారా బాబాజాన్ మెహెర్‌బాబా యొక్క సద్గురువుగా తెలుసుకున్నాడు.
అహ్మద్‌నగర్‌కు దగ్గరగా వున్న మెహెరాబాద్‌లో
మెహెర్‌బాబా వుంటాడని తెలుసుకున్నాడు.
ఆ వెంటనే మెహెర్‌బాబాను దర్శించుకున్న సావక్‌జీకి
తానెంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆధ్యాత్మిక గురువు లభించాడని తృప్తి చెందాడు.
ముంబాయి నుండి అహ్మద్‌నగర్‌కు
సుమారు 12 గంటలు ప్రయాణం.
ఐనప్పటికీ ప్రతి ఆదివారం బాబా దర్శనార్ధం
మెహెరాబాద్‌కు వచ్చేవాడు.
ఇతర రోజుల్లో కూడా బ్యాంకులో తన పని అయిపోగానే సాయంత్రం పూట
ముంబాయిలోని చౌపాతీ బీచ్ దగ్గరకు వెళ్ళి అక్కడున్న సాధు సన్యాసులకు
తన దగ్గరున్నదాంట్లో ఎంతోకొంత సహాయం చేస్తుండేవాడు.
వాళ్ళు నిజమైన సాధువులా? కాదా? అనేది సావక్ పట్టించుకునేవాడు కాదు.
అలాగే ఉపాసనీ మహారాజ్, బాబాజాన్, నారాయణ మహారాజ్‌ల దగ్గరకి కూడా
తరచు వెళ్ళి త్వరలో తనకు మెహెర్‌బాబా ఆశీస్సులు లభించేలా ఆశీర్వదించమని
వారిని కోరేవాడు. రాత్రిళ్ళు బాగా పొద్దుపోయేదాకా ఆధ్యాత్మిక గ్రంధాలు
చదువుతుండేవాడు. ఇదంతా నర్గీస్‌కు కొంత ఇబ్బందికరంగా వుండేది.
ఇష్టం కూడా వుండేది కాదు.
సావక్ మీదున్న ప్రేమతో ఈ బాధల్ని భారమైనా అయిష్టంగానే భరించింది.
సావక్ తన డబ్బులు, సమయం సాధువులకే ఎక్కువగా కేటాయిస్తున్నాడని ఆమె
బాధపడేది. ఇటీవల తరచూ ప్రతి ఆదివారం సెలవు రోజున కొత్తగా
మెహెర్‌బాబా దగ్గరకు వెళ్ళడం ఆమెకు మరింత బాధ కలిగించింది.
ఈ విషయాలన్నీ ఆమె తల్లితండ్రులకు తెలిసి సావక్‌ను వదిలి
తమ వద్దకు వచ్చేయమన్నారు.
సావక్‌తో విడాకులు తీసుకోమన్నారు.
అప్పటికి ఆమెకు పండంటి ఆడ పిల్ల పుట్టి ఐదు నెలలయ్యింది.

ఇదిలావుండగా ఒకరోజున మెహెర్‌బాబా ముంబాయికి వచ్చారని నర్గీస్‌కి తెలిసింది.
నర్గీస్ నేరుగా బాబా వున్న బసకి వెళ్ళింది.
మెహెర్‌బాబాను కలవాలని బయట వున్న కాపలాదారుడుగా వున్న
మండలి సభ్యుడు విష్ణు మాస్టారును అడిగింది.
ఆ సమయంలో మెహెర్‌బాబా బయటకెళ్ళారు.
తర్వాత రమ్మనమని చెప్పాడు.
ఆయన ఎప్పుడొస్తే అప్పటి దాకా ఇక్కడే వేచి వుంటానని,
ఆయనను కలవకుండా వెళ్ళనని భీష్మించుకుని అక్కడే కూర్చుంటానంది.
ఆ దరిమలా మెహెర్‌బాబా వచ్చి అటు ఇటూ పచార్లు చేస్తూ
నర్గీస్ అక్కడే వున్నా పట్టించుకోకుండా,
ఆమెను చూసీ చూడనట్లున్నారు బాబా.
ఆ తర్వాత కొద్దిసేపటికి బాబా నర్గీస్‌ను తన గదిలోకి పిలిచారు.
ఆమె మెహెర్‌బాబాను చూస్తూనే,
నీవేనా మెహెర్‌బాబావి? అని ప్రశ్నించింది.
ఆ **నేనే** అన్నట్లు బాబా తల వూపారు.
ఏం కావాలని బాబా అడిగారు.
బాబా చూపులతో ఆమె మనస్సు కరిగి కళ్ళంబడి నీరు కారింది.
తన బాధను వెళ్ళబోసుకుంది.
తననీ, తన పిల్లనీ, సంసారాన్ని త్యజించిన
సావక్ వైనాన్ని దీనంగా బాబాకు చెప్పుకుంది.
తన కాపురం నిలబెట్టమని వేడుకుంది.
బాబా తన సంజ్ఞలతో
**నేను మిమ్మల్ని కలిపేవాడినే కాని, విడదీసేవాడిని కాదన్నారు.**
ఈ మాటలు ఆమె హృదయాన్ని తాకాయి.
బాధపడొద్దన్నారు.
దీంతో నర్గీస్ హృదయం తేలికయింది.
సంతోషంగా వెనుతిరిగింది.
ఒకరోజున సావక్‌తో బాబా మాట్లాడుతూ,
చక్రవర్తివంటి నా దరి చేరాక,
నీవిక చిన్నాచితక సాధువుల దగ్గరకు వెళ్ళాల్సిన పనిలేదన్నారు.
చక్రవర్తితో నేరుగా పరిచయమున్నప్పుడు,
రాజావారి కోటలో ప్రవేశానికి

కావలివాళ్ళ సిఫార్సు అవసరమా? అని బాబా ప్రశ్నించారు.
ఆ దరిమిలా సావక్ సాధువుల ఆశ్రమాలకు ఎప్పుడైనా వెళ్ళినా,
బాబా ఆదేశాల మేరకు మాత్రమే వెళ్ళాడు.
ఆ తర్వాత చాలాకాలం పాటు సావక్ - నర్గీస్‌లు సంతోషంగా కలిసి
బాబా సేవలో తరించారు. మస్తుల కోసం నర్గీస్ దుస్తులను కుట్టి ఇచ్చేది.
ఆ తర్వాత సావక్ తానిక బాబా ఆశ్రమంలో శాశ్వతంగా చేరాలని తహతహలాడాడు.
ఈ మాటనే బాబాకు తెలియజేస్తూ, 1939లో ఒక ఉత్తరం రాశాడు.
**అన్నీ వదిలిపెట్టి నీ దరి చేరాలన్నదే తన జీవితాశయమని** ఆ లేఖలో రాశాడు.
నీ గురించి నాకు తెలుసు.
నీ మనస్సులోని కోరిక నాకు తెలుసు.
కాబట్టి అన్నీ వదిలి తనవద్దకు రమ్మనమని
బాబా స్వయంగా తన చేవ్రాలుతో సావక్‌కు జాబు రాశారు.
దీంతో సావక్ ఉన్నఫళంగా బాబా ఆశ్రమంలో చేరడానికి సిద్ధమయ్యాడు.
బాబా లేఖ అందుకున్న రోజునే బ్యాంక్ ఏజెంటుగా (మేనేజరుగా)
ప్రమోషన్ ఆర్డర్లు అందుకున్నాడు.
అయినా ఉద్యోగానికి రాజీనామా సమర్పించాడు.
సావక్ తీసుకున్న ఈ నిర్ణయంతో నర్గీస్ హతాశురాలైంది.
తానిక ఉద్యోగం చేయలేనని తన మనసంతా మెహెర్‌బాబాపైనే
వుందని ఆమెకు సర్దిచెప్పుకున్నాడు.
సావక్ చేసిన ఈ హఠాత్ పరిణామాన్ని
బాబాకు తెలియజేస్తూ నర్గీస్ బాబాకు ఒక లేఖ రాసింది.
బాబా అప్పట్లో బెంగళూరులో వున్నారు.
సావక్‌ను అక్కడకి రమ్మన్నారు బాబా.
నీవు నన్ను మీ ఆశ్రమంలో అనుమతించకపోతే
నేను ఏ హిమాలయాలకో వెళ్ళిపోతానని చెప్పాడు.
నాకన్నా గొప్పవాడైన మరో గురువు నీకు హిమాలయాలలో దొరికితే
నీవు తప్పక వెళ్ళమని బాబా చమత్కరించారు.
మెహెరాశ్రమంలో తనని అనుమతించమని వేడుకున్నాడు.
ముందు నీవు ముంబాయికి వెళ్ళి నర్గీస్‌తో సంప్రదించమన్నారు.
నీవు ఇక్కడకు రావడానికి నీ భార్య ఏమంటుందో అడిగి తెలుసుకోమన్నారు.
ఆ తర్వాత కొద్దిరోజులకు సావక్, నర్గీస్‌లు ఇద్దరూ బాబా దగ్గరకు వచ్చారు.
వారిద్దరినీ చూస్తూనే ..

సావక్ నా ఆశ్రమానికి వచ్చి చేరతానంటున్నాడని
నర్గీస్‌తో బాబా అన్నారు. అది నీకు ఇష్టమేనా?
అని తిరిగి బాబా ఆమెతో అన్నారు.
బాబా నేను సావక్ ఎక్కడ వుంటే, నేనూ అక్కడే వుంటాను.
ఆయన్ని అనుసరిస్తాను. ఆయనకి తోడుగా వుంటాను.
మా ఆస్థిపాస్తులన్నీ కూడా నీకు చెందినవే అని అంది.
బాబా ఆమెకేసి ప్రేమగా చూశారు.
వెంటనే ముంబాయి వెళ్ళి తగిన ఏర్పాట్లు చేయమన్నారు.
వారు ముంబాయికి వెళ్ళి, వారి దగ్గరున్న ప్రతి వస్తువునీ,
కుట్టు మిషన్ మినహాయించి అన్నింటినీ అమ్మివేశారు.
కుట్టు మిషన్‌ను వారితో వుంచుకోవడానికి నర్గీస్ బాబా దగ్గర అనుమతి తీసుకుంది.
ఆ మిషన్ మీద మస్తుల కోసం వారి దుస్తులు కుడుతుండేది.
అందుకోసం కుట్టు మిషన్‌ని తనతో తెచ్చుకుంటానని బాబా అనుమతి కోరితే ఆయన వెంటనే అందుకు అంగీకరించారు. 1940 మార్చి 15 కొత్వాల్ కుటుంబీకులు – సావక్, నర్గీస్ వారి ముగ్గురు పిల్లలు నాజూ, హిల్లా, ఆదీలు తమ యావదాస్తినీ వున్నవన్నీ ముంబాయిలో అమ్మివేసి కట్టుబట్టలతో, కేవలం కుట్టు మిషన్‌తో ఆనాడు బాబా వుంటున్న బెంగళూరు మహానగరానికి చేరుకున్నారు.
వారితోపాటు అమ్మివేయగా వచ్చిన డబ్బును ఒక కాగితం ప్యాకెట్‌లో వుంచి, అలాగే నర్గీస్‌కు చెందిన బంగారు నగలన్నీ ఒక చిన్న పెట్టెలో వుంచి బాబా ముందు నిలిచారు. నర్గీస్ తన యావదాస్తినీ కోల్పోయి గొప్ప షాక్‌లో వున్నట్లుగా కనిపించింది. చేతిలో చిల్లిగవ్వలేని పరిస్థితి వారిది. సావక్ బాబా దగ్గరకు వెళ్ళడానికి, రావడానికి ఆమె అభ్యంతరం చెప్పలేదు. కానీ నేడు వారున్న పరిస్థితి భిన్నంగా వుంది.
ఆమెకు కాలూ చెయ్యి ఆడుతున్నట్లుగా లేదు. ముంబాయిలో అమ్మివేయగా వచ్చిన నగదు మొత్తాన్ని ఒక చిన్న కాగితం కవరులో పెట్టి బాబాకి అందించాలనుకున్నాడు. కానీ బాబా కేవలం మస్తులకి లేదా పేదవారికి ఎవరికైనా దానం ఇచ్చేటప్పుడు మాత్రమే డబ్బు ముట్టుకుంటున్నారు. ఆయన చేత్తో డబ్బు తాకడాన్ని మానేసి అప్పటికే చాలా కాలం అయ్యింది. అందుకే బాబా తన కోటు జేబులో ఆ డబ్బుల ప్యాకెట్ వుంచమని సంజ్ఞ చేశారు. ఆ తర్వాత సావక్ నర్గీస్ బంగారు ఆభరణాలున్న చిన్న పెట్టెను బాబా చేతికి అందించాడు. బాబా దాన్ని ప్రేమగా స్వీకరించారు.
అయితే బాబా వెంటనే తన కూర్చున్న చోటు నుంచి లేచి నర్గీస్ వున్న గది దగ్గరకు వెళ్ళారు. సావక్ నాకు ఈ బంగారపు నగలున్న పెట్టెను ఇచ్చాడు.
ఈ పెట్టె నీదే కదా? అని అడిగారు. ఆమె అవును బాబా అంది.

అయితే ఆ నగలు గట్రా అన్నీ నీకు చెందినవే.
వాటితో నీ ఇష్టమొచ్చినట్లు చేయమని వినమ్రంగా చేతులు జోడించిందామె.
బాబా అంతటితో ఆగలేదు సరికదా, ఇంకా ఏమన్నారంటే నర్గీస్‌తో,
ఇంతేనా? ఇంకా ఏమైనా మిగిలి వున్నాయా!! అని అడిగారు.
ఆమె ఇంకేమీ లేవు బాబా..., అన్నీ సంపూర్ణంగా నీకు సమర్పించుకున్నాము
అని చెప్పబోతూ, ఒక్క క్షణం ఆగి, బాబా ప్రశ్నించిన తీరును ఆలోచించుకుని,
లేదు బాబా అంటూ ఒక్కక్షణం ఆమె ఆగింది.
వెంటనే తన ఇద్దరు చిన్న ఆడపిల్లల దగ్గరకు వెళ్ళి వారి చెవులకి వున్న బంగారు
రింగులను తొలగించింది. వాటిని ఆ పిల్లల చేతికిచ్చి బాబాకి అందజేయమంది.
ఇప్పుడు బాబా ముఖంలో ప్రేమపూర్వక నవ్వు, వెలుగు కనిపించాయి.
నర్గీస్ కేసి చూస్తూ, నీ భవిష్యత్ గురించి ఏమీ బెంగపడొద్దని భరోసా ఇచ్చారు.
ఈ రోజు నుంచి ప్రతి చిన్న విషయాన్ని నేను చూసుకుంటానని బాబా హామీ ఇచ్చారు.
సావక్‌కేసి గర్వంగా చూస్తూ, నీకు నేను మహాభాగ్యం ప్రసాదిస్తానన్నారు.
**You are My Circle. You will surely realize Me** అని,
బాబా సావక్‌ను ఆశీర్వదించారు.

*****

1947 సెప్టెంబరు 17న బాబా తన మండలితో కలిసి సూరత్‌కి ప్రయాణమయ్యారు.
ఆ రోజున మెహెరాబాద్‌లో వున్న సావక్ కొత్వాల్ కుమారుడు **“ఆదీ”**
తీవ్ర జ్వరంలో వున్నాడు. బ్రతకడం కష్టమని వైద్యులు తేల్చి చెప్పేశారు.
ఏ క్షణంలోనైనా ప్రాణం పోవచ్చు. అంత్యక్రియలకి ఏర్పాట్లు చేశారు.
ఇది తెలిసిన బాబా సూరత్ పర్యటనకు తనతో బయల్దేరిన డాక్టర్ నీలూ, డాంకిన్‌లను
ఆగిపొమ్మన్నారు. పిల్లవాడి ఆరోగ్యం చూడమని చెప్పి ఆయన సూరత్‌కి బయల్దేరారు.
రైలు ఆగిన ప్రతి స్టేషన్‌లో మెహెరాబాద్ నుంచి ఏమైనా కబురు వచ్చిందా? అని ఆదీ
ఆరోగ్యం గురించి బాబా గంట గంటకు వాకబు చేస్తూనే వున్నారు. అవతారుని
ఆశీశ్శులతో ఆదీ గండం నుండి బయటపడ్డాడు. ఈ వార్త అందరికీ సంతోషాన్నిచ్చింది.

*****

యావదాస్తినీ వదులుకుని, చిల్లిగవ్వ చేతిలో లేకుండా అవతారుని ఆశ్రమంలో మండలి
సభ్యునిగా చేరిన సావక్, సుమారు ఐదు దశాబ్దాలు బాబా సేవలో విధేయతతో
అంకితమయ్యాడు. సావక్ కొత్వాల్ 1989 జూన్ 7వ తారీఖున ముంబాయిలో
బాబాలో ఐక్యమయ్యాడు. సావక్ ధన్యుడు.

# జీవిత సభ్యులు - ఆదిలాబాద్

**2002 - మే 2014 వరకు**

| | | | |
|---|---|---|---|
| 1 | Sitaramaiah. B Asifabad TRFD TO HYD | Aug, 02 | 1000 |
| 2 | Jonna Vijayakumar, Nirmal | Aug, 02 | 1000 |
| 3 | Balakoteshwar Rao J Bellampally | Sept, 02 | 1000 |
| 4 | Harikishan Ch. Nirmal | Sept, 02 | 1000 |
| 5 | B. Ranganadha Swamy, Mancheriyal | Jun, 05 | 1000 |
| 6 | Thota Komaraiah | May, 06 | 1000 |
| 7 | Tippani Dammaiah | May, 06 | 1000 |
| 8 | Tippani Lingaiah, Luxettipeta | Jun, 07 | 1000 |
| 9 | N. Sattaiah | July, 14 | 1000 |
| 10 | Tota Rajanna | July, 14 | 1000 |
| 11 | A. Rajeswari | July, 14 | 1000 |

## జీవిత సభ్యత్వం రెండు దఫాలుగా చెల్లించినవారి వివరములు

**2002 - మే 2014 వరకు, అదిలాబాద్**

| | | | |
|---|---|---|---|
| 12 | Baisa Balaji Singh, Mancherial | Sep, 08 | 500 |
| | Baisa Balaji Singh, Mancherial | Jan,09 | 500 |
| 13 | Dasari Ranga Goud | Dec, 06 | 500 |
| | Dasari Ranga Goud, Mancherial | Dec. 08 | 500 |
| 14 | K. Visweswara Sarma, Mancherial | Oct. 08 | 500 |
| | K. Visweswara Sarma, Mancherial | Jan,09 | 500 |
| 15 | Ranga Veeresham, Mancherial | Oct. 08 | 500 |
| | Ranga Veeresham, Mancherial | Jan,09 | 500 |
| 16 | Ravikanth Padmakar, | Dec, 06 | 500 |
| | Ravikanth Padmakar, Mancherial | Feb. 11 | 500 |

## జీవిత సభ్యత్వం కొరకు రూ 500 మాత్రమే చెల్లించినవారి వివరములు

**2002 - మే 2014 వరకు, అదిలాబాద్**

| | | | |
|---|---|---|---|
| 1 | A. Laxman Rao, Mancherial | Oct. 08 | 500 |
| 2 | Anna Rao | Sept, 07 | 500 |
| 3 | Aravind Ch. | Jun, 06 | 500 |
| 4 | M. Ananda Kumar | Feb. 11 | 250 |
| 5 | Mukha Narasaih, Budhavarppet, NIRMAL | Sep, 04 | 500 |
| 6 | P.Vijaya shekar Reddy, Kundli | Aug, 10 | 400 |
| 7 | Polishetty Vilas, Nirmal | Aug, 04 | 500 |
| 8 | Sakkari Satyanarayana, Nirmal | Aug, 04 | 500 |
| 9 | Santhi Ramesh, P. Nirmal | Apr, 05 | 500 |
| 10 | Chinta Narasaiah, Nirmal | July, 13 | 500 |

# ఆంధ్రా గెస్టు హౌసు

2015 జనవరి అవతారుని అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికులు, ముఖ్యంగా ఆంధ్రాగెస్టు హౌసుకు జీవిత సభ్యత్వం చెల్లించిన వారు, వయస్సురీత్యా పెద్దవారు, తమ వివరాలను త్వరలో నమోదు చేయించుకోవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై. శ్రీనివాస్ కోరుతున్నారు.

జలనిధికి దాతలు విరాళాలు పంపాలని ఆయన కోరుతున్నారు.

మరిన్ని వివరాలకు మేనేజర్, 0241-2548544 సంప్రదించగలరు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month